

# ఎల్లో సింగం


YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 280 | పేజీలు 14 | వేల 4/- | శుక్రవారం 26 సెప్టెంబర్ 2025




# ప్రతి ఏటా డీఎస్సీ





- బాబు ష్యూరిటీ... జాబు గ్యారెంటీ నినాదాన్ని నిజం చేశాం
- పారదర్శకంగా 15,941 టీచర్ల నియామకం
- లోకేష్ బృందానికి సీఎం అభినందనలు
- విలువలతో కూడిన విద్యకు బలమైన బదులు
- మహిళలే ఉత్తమ ఉపాధ్యాయులు: సీఎం ప్రశంస
- "నో బ్యాగ్ డే"లా కొత్త విద్యా సంస్కరణలు
- డీఎస్సీని అడ్డగించిన చీకటి శక్తులకు సీఎం ఫైర్
- విద్యా రంగంలో సమూల మార్పుల దిశగా అడుగులు
- కొత్త టీచర్లకు నియామక పత్రాలు అందచేసిన సీఎం చంద్రబాబు

"ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహణే మా వాగ్దానం, పారదర్శకతే మా ఆయుధం" అంటు మెగా డీఎస్సీ ద్వారా **15,941** మంది అభ్యర్థులకు ఉపాధ్యాయ నియామక పత్రాలు అందజేసారు. విద్యకు విలువలు చేర్చే విధంగా టీచర్లను ప్రేరేపిస్తూ, మహిళల పాత్రను కొనియాడుతూ, విద్యా రంగాన్ని సమూలంగా మార్చే దిశగా ప్రభుత్వం దూసుకెళ్తోంది. 'బాబు ష్యూరిటీ – జాబు గ్యారెంటీ' హామీని మరోసారి నిజం చేస్తూ, ఉద్యోగాల ప్రక్రియను కొత్త ప్రామాణికాలకు చేర్చారు."

– సీఎం చంద్రబాబు నాయుడు

## తిరుమలలో భక్తుల కోసం
## విప్లవాత్మక సదుపాయాలు



- ఆధునిక సాంకేతికతతో రద్దీ నియంత్రణ
- కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సమగ్ర పర్యవేక్షణ
- టీటీడీ సేవల్లో కొత్త మైలురాయి
- శ్రీవారి దర్శనానికి వేగవంతమైన క్యూలైన్ నిర్వహణ
- ప్రకృతి పరిరక్షణపై ప్రత్యేక దృష్టి
- 6,000 కెమెరాల సాయంతో పర్యవేక్షణ
- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి ప్రారంభించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

## ఏపీ మోడల్ ఎడ్యుకేషన్
## కలసికట్టుగా ప్రపంచానికి చూపుదాం!

- డీఎస్సీ అంటే సిబిఎన్ పారదర్శక నియామకాల హామీ
- 150 రోజుల్లో 150 కేసులు ఎదుర్కొని విజయవంతం
- వచ్చే నవంబర్‌లో టెట్.. ప్రతి ఏడాది డీఎస్సీ నిబంధనగా
- మార్పు మన ఇంటి నుంచే ప్రారంభమవ్వాలి
- విద్యార్థులకు నైతిక విలువల బోధన
- ఫిన్‌ల్యాండ్ కాదు 'ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్'
- 14 డీఎస్సీలు, 2 లక్షల ఉద్యోగాలు - టీడీపీ విద్యా గౌరవం
- గురువులకు గౌరవం మార్గదర్శకుల నుంచి విద్యాస్ఫూర్తి
- గురువుల మార్గదర్శనం వల్లే నేను ఈ స్థాయికి చేరుకున్నా
- నాకు లైఫ్ టైం గురువు మా నాన్న చంద్రబాబు: లోకేష్
- మెగా డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి లోకేష్



# ప్రతి ఏటా డీఎస్సీ



- **పారదర్శకంగా 15,941 టీచర్ల నియామకం**
- **లోకేష్ బృందానికి సీఎం అభినందనలు**
- **విలువలతో కూడిన విద్యకు బలమైన బదులు**
- **మహిళలే ఉత్తమ ఉపాధ్యాయులు: సీఎం ప్రశంస**
- **"నో బ్యాగ్ డే"లా కొత్త విద్యా సంస్కరణలు**
- **డీఎస్సీని అడ్డగించిన చీకటి శక్తులకు సీఎం ఫైర్**
- **విద్యా రంగంలో సమూల మార్పుల దిశగా అడుగులు**
- **కొత్త టీచర్లకు నియామక పత్రాలు అందచేసిన సీఎం చంద్రబాబు**

**అమరావతి, సెప్టెంబర్ 25(ఎల్లో సింగం):** ప్రతి ఏడాది డీఎస్సీ నోటిఫికేషన్ ఉంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిరుద్యోగులు, ఈ ఏడాది డీఎస్సీలో క్వాలిఫై కాని వారంతా ప్రిపేర్ అవుతూ ఉండాలని సూచించారు. ఇకపై ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని... దాని కోసం ప్రత్యేకంగా అనుమతులు తీసుకోవాల్సిన అవసరం లేదని మంత్రి నారా లోకేష్ కు సీఎం చంద్రబాబు చెప్పారు. మెగా డీఎస్సీలో విజేతలకు ఉపాధ్యాయ పోస్టుల నియామక పత్రాలను జారీ చేసే కార్యక్రమం గురువారం రాష్ట్ర సచివాలయం సమీపంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన 15,941 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందించారు. అన్ని జిల్లాల నుంచి నియామక పత్రాలు అందుకునేందుకు కుటుంబ సభ్యులతో సహా కొత్తగా రిక్రూట్ అయిన టీచర్లు తరలి వచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."సీఎంగా బాధ్యతలు చేపట్టాక తొలి సంతకం మెగా డీఎస్సీ ఫైల్ పైనే పెట్టాను. అవినీతి లేకుండా పారదర్శకంగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టాం... టీచర్ల నియమించాం. 150 రోజుల్లో ఈ ప్రక్రియను సమర్థవంతంగా చేపట్టిన మంత్రి నారా లోకేష్ బృందాన్ని అభినందిస్తున్నాను. ఇక టీచర్లుగా నియామక పత్రాలు తీసుకున్న ఉపాధ్యాయులను అభినందిస్తున్నాను. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా బాబు ష్యూరిటీ... జాబు గ్యారెంటీ అని చెప్పాను... దాన్ని నిజం చేస్తున్నాం. రూ. 10 లక్షల కోట్లు పెట్టుబడులకు ఎంఓయూలు కుదుర్చుకున్నాం.. 10 లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి. 15 ఏళ్లల్లో 14 సార్లు డీఎస్సీని పెట్టాం.. 1,96,619 ఉద్యోగాలిచ్చాం. ఇక పైనా ప్రతి ఏడాది డీఎస్సీ ఉంటుంది." అని సీఎం చెప్పారు.

### చదువు చెప్పడంలో మహిళలే బెస్ట్

"సూపర్ సిక్స్ హామీల్లో మొదటి హామీ యువతకు 20 లక్షల ఉద్యోగాలివ్వడమే. దాంట్లో భాగంగా మెగా డీఎస్సీపై తొలి సంతకం చేశాను. మెగా డీఎస్సీని సూపర్ హిట్ చేశారు. ఉద్యోగం సంపాదించాలన్న మీ కోరిక తీరింది... పేదరికం లేని సమాజం చూడాలనేది నా కోరిక. పేదరికం లేని సమాజాన్ని చూడాలంటే... విద్యతోనే సాధ్యం.. దాన్ని టీచర్లే నెరవేర్చాలి. మగవాళ్లకంటే మహిళలే మంచిగా చదువు చెప్పగలరు. ఇంటిని కూడా మహిళలే చక్కగా తీర్చిదిద్దుతారు. అందుకే సంక్షేమ కార్యక్రమాలు అందించే విషయంలో మహిళలకే ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తున్నాం. మహిళలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు తెచ్చాం. స్త్రీ శక్తి ద్వారా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. దీపం పథకం అమలు చేస్తున్నాం. తల్లికి వందనం కింద ఎంత మంది పిల్లలున్నా.. వారందరికీ రూ. 15 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయింది. ప్రధాని సూపర్ జీఎస్టీ తెచ్చారు... ధరలు తగ్గించారు. దసరా, దీపావళి పండుగలను ఆనందంగా జరుపుకోవాలి. అభివృద్ధితో ఉద్యోగాలు వస్తాయి... ఆదాయం పెరుగుతుంది.. సంక్షేమం సజావుగా సాగించవచ్చు." అని చంద్రబాబు అన్నారు.

### విద్యా రంగాన్ని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు...

"తొలిసారిగా సీఎం అయినప్పటి నుంచి విద్య పైనే ఎక్కువ శ్రద్ధ పెట్టాను. ఐటీ చదవమని ఆ రోజుల్లో చాలా మందికి చెప్పాను... కొందరు నా మాటపై నమ్మకంతో పట్టణాలకు వచ్చి చదువుకున్నారు. ఆ రోజు చక్కగా చదువుకున్నవారు... ఇప్పుడు విదేశాలకు వెళ్లారు.. బాగా స్థిరపడ్డారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రులందరూ కలిసి ఎంత మంది టీచర్లను నియమించారో... నేను ఒక్కడినే అంత మంది టీచర్లను నియమించాను. ఇదీ నేను విద్యా రంగానికి ఇచ్చే ప్రాధాన్యత. విద్యా రంగాన్ని నేను ఎప్పుడూ అశ్రద్ధ చేయలేదు.. నిర్లక్ష్యం చూపలేదు. టీచర్లుగా బాధ్యతలు తీసుకున్న మీరంతా బాగా పని చేయాలి... మంచి పేరు తీసుకురావాలి. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేలా టీచర్లంతా పని చేయాలి. విద్యా రంగంలో సంస్కరణలు తెస్తున్నాం... సన్న బియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. పేరెంట్-టీచర్ మీటింగులు నిర్వహిస్తున్నాం. మన బడి-మన భవిష్యత్ పేరుతో మౌళిక సదుపాయాల కల్పన చేపడుతున్నాం. టీచర్ల బదిలీల చట్టంతో పారదర్శకంగా ఒక్క ఫిర్యాదు కూడా లేకుండా టీచర్ల బదిలీలు పూర్తి చేశాం. నారా లోకేష్ నో బ్యాగ్ డే విధానం తెచ్చారు... ఇది వినూత్నంగా ఉంది. స్కూళ్లు తెరిచేలోగానే స్కూల్ కిట్లు, పుస్తకాలు ఇచ్చాం." అని ముఖ్యమంత్రి చెప్పారు.

### విలువలతో కూడిన విద్యనందించాలి

"విలువలతో కూడిన విద్యను అందించేలా టీచర్లంతా పని చేయాలి. పిల్లల్లో నైతిక విలువలను పెంచేలా టీచర్లు పాఠాలు చెప్పాలి. పిల్లల్లో నైపుణ్యాలు పెంచే బాధ్యత టీచర్లు తీసుకోవాలి. భవిష్యత్తులో విద్యా రంగంలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయోననేది టీచర్లు ఊహించగలగాలి. మారిన పరిస్థితులకు అనుగుణంగా టీచర్లు అప్డేట్ అవుతూ ఉండాలి. నేను నిత్య విద్యార్థిని... కొత్త విషయాలు నేర్చుకుంటాను.. ప్రజలకు ఉపయోగపడే అంశాలు ఉంటే వాటిని అమలు చేస్తాను. కూటమి ప్రభుత్వం వచ్చాకే విద్యా వ్యవస్థలో మార్పులు వచ్చాయి. నో అడ్మిషన్లు బోర్డులు పెట్టే స్థాయికి ప్రభుత్వ పాఠశాలలను తెచ్చారు... ఇది మరింతగా పెరగాలి. విద్యా శాఖ కఠినంగా ఉంటుందని చెప్పాను.. అయినా లోకేష్ ఛాలెంజ్ గా తీసుకున్నారు. ప్రాథమిక విద్య బాగుంటే ఉన్నత చదువులు అద్భుతంగా ఉంటాయి.. దీంతో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తుంది." అని సీఎం వివరించారు.

### మంచి చేయరు... చేస్తే ఓర్వలేరు

"ఏపీలో ఓ చేతకాని పక్షం ఉంది. ఆ చేతకాని పక్షం మంచి చేయదు. మంచి జరుగుతుంటే ఓర్వలేదు. డీఎస్సీని అడ్డుకునేందుకు 106 కేసులు వేశారు. కానీ ఇబ్బందులను అధిగమించి డీఎస్సీ నిర్వహించారు. పోస్టింగుల కోసం పైరవీలు చేసే పరిస్థితి గతంలో ఉండేది. కానీ టీడీపీ ప్రభుత్వంలో ఎప్పుడూ ప్రతిభ ఆధారంగానే పోస్టింగులు ఇచ్చాం. 2019-24 మధ్య కాలం విద్యా వ్యవస్థకు ఓ శాపం. 10 లక్షల మంది పిల్లలు గత పాలకుల హయాంలో ప్రభుత్వ స్కూళ్ల నుంచి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లిపోయారు. ఏపీ విద్యా రంగాన్ని 19వ స్థానానికి దిగజార్చారు. ఇంగ్లీష్ మీడియం పేరుతో ప్రాథమిక విద్యా వ్యవస్థను నాశనం చేశారు. తెలుగు మీడియంను రద్దు చేశారు. ఇంగ్లీష్ మీడియం అంటూ కొందరిని రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. రాజకీయాల కోసం విద్యార్థుల జీవితాలతో ఆడుకున్నారు." అని ముఖ్యమంత్రి విమర్శించారు.

### టీచర్లతో ముఖాముఖి

గతంలో జరిగిన కార్యక్రమాలన్నింటికంటే భిన్నంగా జరిగిన ఈ సభలో కొత్తగా నియమితులైన టీచర్లతో సీఎం ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తనను రాజకీయాల్లో ప్రోత్సహించిన ఎకనామిక్స్ ప్రొఫెసర్ డీఎల్ నారాయణను ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. పిల్లలను ప్రోత్సహిస్తే.. ఎంతటి కష్టమైన పనిని అయినా... సులభంగా సాధిస్తారని సీఎం చెప్పారు. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను గమనించాలని... సమాజానికి మంచి పేరు తెచ్చేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విద్యాశాఖ ఉన్నతాధికారులు, బీజేపీ ఏపీ చీఫ్ మాధవ్ పాల్గొన్నారు.







# ఏపీ మోడల్ ఎడ్యుకేషన్

# కలసికట్టుగా ప్రపంచానికి చూపుదాం!

- డీఎస్సీ అంటే సిబిఎన్ పారదర్శక నియామకాల హామీ
- 150 రోజుల్లో 150 కేసులు ఎదుర్కొని విజయవంతం
- వచ్చే నవంబర్‌లో టెట్.. ప్రతి ఏడాది డీఎస్సీ నిబంధనగా
- మార్పు మన ఇంటి నుంచే ప్రారంభమవ్వాలి
- విద్యార్థులకు నైతిక విలువల బోధన
- ఫిన్ల్యాండ్ కాదు 'ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్'
- 14 డీఎస్సీలు, 2 లక్షల ఉద్యోగాలు - టీడీపీ విద్యా గౌరవం
- గురువులకు గౌరవం మార్గదర్శకుల నుంచి విద్యాస్ఫూర్తి
- గురువుల మార్గదర్శనం వల్లే నేను ఈ స్థాయికి చేరుకున్నా
- నాకు లైఫ్ టైం గురువు మా నాన్న చంద్రబాబు: లోకేష్
- మెగా డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి లోకేష్



**అమరావతి, సెప్టెంబర్ 25(ఎల్లో సింగం):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన విధంగా ఇకపై ప్రతిఏటా డిఎస్సీ నిర్వహిస్తాం, నవంబర్ లో టెట్ చేపడతాం, వచ్చేఏడాది మళ్లీ పారదర్శకంగా డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. సచివాలయం సమీప ప్రాంగణంలో మెగా డిఎస్సీ విజేతలకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... 150రోజుల్లో డిఎస్సీ నిర్వహించడం ఒక చరిత్ర, ఇది నెవర్ బిఫోర్, ఎవర్ ఆఫ్టర్. రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులతో మాకు మూడుతరాలు డిఎస్సీ ప్రకటించే అవకాశం వచ్చింది. ఎన్టీఆర్, చంద్రబాబు తర్వాత నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు చేతులెత్తి నమస్కరిస్తున్నా. సమిష్టి కృషితో ప్రభుత్వ విద్యావ్యవస్థను దేశానికే దిక్సూచిగా మారుద్దాం...ఎపి మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం అంతా కలసికట్టుగా కృషిచేద్దాం. విద్యారంగాన్ని రాజకీయాలకు అతీతంగా ఉంచేందుకు వ్యవస్థలో పలు కీలకమైన సంస్కరణలు తెచ్చాం. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో విద్యార్థిమిత్ర, డొక్కా సీతమ్మ పేరిట మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నాం. ప్రాథమిక విద్యలో నాణ్యత పెంచేందుకు 9600 స్కూళ్లలో వన్ క్లాస్ వన్ టీచర్ విధానాన్ని తెచ్చాం. విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేందుకు ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావుగారిని క్యాబినెట్ ర్యాంకుతో సలహాదారుగా నియమించాం. కారు, ఫోన్ తోపాటు కనీసం బాటిల్ నీరు కూడా ఆయన తీసుకోలేదు. ఆయన నిబద్ధతను అభినందిస్తున్నా. నైతిక విలువలపై తాను రాసిన నాలుగు పుస్తకాలను విద్యార్థులకు అందించాలని ఆయన కోరారు. మహిళలను గౌరవించడం నర్సరీ నుంచే నేర్పించాలి. మార్పు మన ఇంటినుంచే రావాలి. మా ఇంట్లో మా తల్లి నుంచే గౌరవిస్తున్నాం. 1,2 తరగతుల పుస్తకాల్లో ఇంటిపనుల ఫోటోలను చెరో సగంగా ఉండేలా మార్పులు చేశాం. పాఠశాల విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చాం. విద్యార్థులకు పుస్తకాల బరువు తగ్గించాం.. శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తున్నాం. నైతిక విలువలు, లింగ సమానత్వం, రాజ్యాంగం గురించి పాఠాలు రూపొందించామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## డిఎస్సీ అంటే సిబిఎన్...

తెలుగుదేశం పార్టీ విద్యకు ఎప్పుడూ ఫస్ట్ ప్రయారిటీ ఇస్తోంది. సిబిఎన్ అంటే డిఎస్సీ... ఊజా అంటేనే ణుగా పేరుపడింది. ఇప్పటివరకూ 14 సార్లు డీఎస్సీలు నిర్వహించ 2 లక్షల టీచరు పోస్టులు భర్తీ చేశాం. సెప్టెంబర్ 5న టీచర్స్ డేకి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడు నిర్వహించిన డీఎస్సీలో ఎంపికైన వారు చేతులు ఎత్తండని కోరితే...హాలులో 99 శాతం మంది చేతులు ఎత్తారు. ఇదీ తెలుగుదేశం పార్టీ ఘనత....ఇదీ చంద్రబాబు డీఎస్సీల చరిత్ర. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన రోజున తొలి సంతకం మెగా డీఎస్సీ పై పెట్టారు. చాలా మంది నవ్వారు.. కొందరు విమర్శించారు. కానీ డీఎస్సీల నిర్వహణలో టీడీపీ, చంద్రబాబు ట్రాక్ రికార్డు వీరెవ్వరికీ తెలియదు. బాబు ఒక్కసారి కమిటైతే.. ఆ టాస్క్ కంప్లీట్ అయ్యే వరకూ ఆగరని ఈ డీఎస్సీ రిక్రూట్మెంట్ స్పష్టం చేసింది.

## అడ్డుకోవాలనే కుట్రతో కేసులు వేయించారు

డీఎస్సీ ఎట్టి పరిస్థితుల్లో జరగకూడదనే కుట్రతో కొందరు 150కిపైగా కేసులు వేయించారు. అధికారులు, న్యాయ సలహాలు తీసుకుంటూ ఎటువంటి లీగల్ సమస్యలు రాకుండా చూసుకున్నారు. 150 కేసులను న్యాయపరంగా ఎదుర్కొంటూనే 150 రోజుల్లో డీఎస్సీ విజయవంతంగా నిర్వహించారు. మెగా డీఎస్సీ మెగా హిట్ కావడానికి కృషి చేసిన అధికారులు కోన శశిధర్, విజయరామరాజు, బి.శ్రీనివాసరావు, ఆకుల వెంకటరమణలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మెగా డీఎస్సీని ప్రభుత్వం 150 రోజుల్లోనే పూర్తిచేసి రికార్డు సృష్టించాం. సుమారుగా 16 వేల పోస్టులు ఒకేసారి భర్తీ చేయడం మరో రికార్డు. ఎస్సీ వర్గీకరణ జరిగిన తర్వాత నిర్వహించిన మొదటి డీఎస్సీలోనే ఇంప్లిమెంట్ చేశాం. స్పోర్ట్స్ కోటా 3 శాతం ఈ డీఎస్సీలో అమలైంది. మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికోద్యోగులు, స్పోర్ట్స్ కోటా సహా అన్ని కేటగిరీల్లో వెర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్లు పకడ్బందీగా పాటించాం. విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో పురుషులకు సమానంగా మహిళలకు అవకాశాలు దక్కాలని తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి పనిచేస్తోంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఈసారి అత్యధికంగా డీఎస్సీలో 49.9% పోస్టులను మహిళలకు దక్కించుకోవడం చాలా సంతోషంగా ఉంది.

## యువగళం యాత్రలోనే మెగా డిఎస్సీ ఆలోచన

ఇంట్లో మొదటి గురువు అమ్మ. హెడ్ మాస్టర్ నాన్న. బడిలో గురువులే అమ్మానాన్నలు. అమ్మానాన్నల తరువాత పిల్లలు ఎక్కువ ఉండేది టీచర్ల తోనే. ప్రపంచంలో ఒక గొప్ప ఆస్తి ఉంది. అది దొంగలు దోపిడీ చెయ్యలేరు. అన్నదమ్ములు వాటాలు అడగరు. ఇతరులు మోసం చేసి తీసుకోలేరు. అదే విద్య. ఎంతో విలువైన విద్యా ఆస్తిని మీరంతా పిల్లలకు ఇవ్వబోతున్నారు. యువగళం పాదయాత్ర నుండి పుట్టింది మెగా డీఎస్సి ఆలోచన. పాదయాత్రలో నడిచేప్పుడు యువతీయువకులతో మాట్లాడేవాడిని. వాళ్ళు ఒక్కటే చెప్పేవారు. మేమంతా ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్నాం. వైసిపి ప్రభుత్వం ఒక్క డీఎస్సి కూడా నిర్వహించలేదు. మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ వేయాలి అని కోరేవారు. అప్పుడే మెగా డీఎస్సీ ఆలోచన మొదలైంది. చంద్రబాబు తొలి సంతకం డిఎస్సీపైన పెడతారని అప్పుడే చెప్పాను. నూతన ఉపాధ్యాయులంతా పట్టుదల, కమిట్ మెంట్ తో పనిచేయాలి. విద్యావ్యవస్థలో



మార్పుతేవాలి. విద్య అంటే ఫిన్ ల్యాండ్, ఢిల్లీ మాత్రమే కాదు. ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రపంచానికి చూపాల్సిన బాధ్యత మీ అందరిపై ఉంది. వ్యవస్థలో మార్పు తెస్తానని విద్యాశాఖను కోరి మరీ తీసుకున్నా. అందరం కలసికట్టుగా పనిచేద్దాం, ప్రపంచానికి ఆంధ్రామోడల్ చూపిద్దాం. అయిదేళ్లలో ప్రతి విద్యార్థికి గ్యారంటీడ్ ఎఫ్ఎల్ ఎన్ అందిద్దాం. ఉత్తమ ఉపాధ్యాయులను ఫిన్ ల్యాండ్, సింగపూర్ అధ్యయనానికి పంపించాలని ముఖ్యమంత్రికి నా విన్నపం.

## గురువుకు దక్కిన గొప్పగౌరవం

ఒక గురువు దక్కిన గొప్ప గౌరవం గురించి ఈ రోజు మీకు చెబుతాను. అది అక్టోబర్ 3 , 1996 సంవత్సరం. అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ ఒమన్ దేశం అధికారిక పర్యటనకు వెళ్లారు. మస్కట్ ఎయిర్ పోర్టుకు ఏకంగా ఒమన్ రాజు ఖబూస్ బిన్ సైద్ వచ్చేశారు. ఆ దేశ అధికారులంతా కంగారు పడిపోయారు. ప్రోటోకాల్ నిబంధనలు పక్కనపెట్టి రాజు గారు ఎయిర్ పోర్టుకి రావడం ఏంటని షాక్ అయ్యారు. తాము ఏమైనా తప్పు చేశామా అని అందరూ భయపడుతున్నారు. డాక్టర్ శంకర్ దయాళ్ శర్మను సాదరంగా స్వాగతించారు ఒమన్ రాజు. రాజు తన కారులో శంకర్ దయాళ్ శర్మను ఎక్కించుకుని, తానే డ్రైవ్ చేసుకుంటూ తీసుకెళ్లారు. ఏమీ అర్థంకాని ఒమన్ ఉన్నతాధికారులు.. ప్రోటోకాల్ ఇలా బ్రేక్ అవడంపై సీరియస్ అయ్యారు. ఒమన్ రాజభవనంలోకి చేరాక తెలిసింది ఏంటంటే ఒమన్ రాజు గతంలో పూణేలో చదువుకున్నారు. అప్పుడు ఆయనకు పాఠాలు చెప్పింది మన శంకర్ దయాళ్ శర్మ గారేనట. ఒమన్ రాజు తన గురువుకి ఇచ్చిన గౌరవం చూశారు కదా. దేవుడు, గురువు ఒకేసారి ఎదురుపడితే మొదట గురువుకే నమస్కారం చేస్తానన్నారు గురు కబీర్ దాస్. అది గురువుల గొప్పతనం.

## నాకు లైఫ్ టైమ్ గురువు చంద్రబాబు

దేశానికి అధినేత అయినా గురువు దగ్గర చదువుకున్న విద్యార్థే. వరల్డ్ రిచ్చెస్ట్ పర్సన్ కూడా ఒక గురువుకు స్టూడెంటే. ఇంజనీర్, డాక్టర్, యాక్టర్, లీడర్, లాయర్... ఎవ్వరైనా ఓ గురువు వద్ద శిష్యుడే. సర్వేపల్లి రాధాకృష్ణన్ తనకు కృష్ణుడితో సమానమైన గురువు అని జాతిపిత మహాత్మా గాంధీ చెప్పారు. తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే బాలికా విద్య కోసం ఎంతగానో కృషి చేసారు. నాకు లైఫ్ టైం గురువు మా నాన్న చంద్రబాబు. మిమ్మల్ని చూస్తుంటే నా టీచర్లు గుర్తొచ్చారు. వాళ్లు చెప్పిన పాఠాలు, కొట్టిన దెబ్బలు ఇంకా నాకు గుర్తున్నాయి. స్కూల్ లో మాది గోల బ్యాచ్ ... మేము ఫ్రెండ్స్ ఆఫ్ ఫస్ట్ బెంచర్స్. అంటే మాది లాస్ట్ బెంచ్. కానీ లాస్ట్ బెంచ్ నుండి స్టాంఫోర్డ్ కి నా ప్రయాణం ఎలా జరిగిందో మీకు చెబుతాను. స్కూల్ లో మంజులా మ్యాడం కొట్టిన దెబ్బలు, రమాదేవి మ్యాడం నేర్పిన డిసిప్లిన్ నాకు గుర్తున్నాయి. ఇంటర్ లో నారాయణ మాస్టారు బ్రిడ్జ్ కోర్సు. కార్నెగీ మెల్లన్ యూనివర్సిటీ లో ప్రొఫెసర్ రాజిరెడ్డి డైరెక్షన్ నేను ఎప్పటికీ మర్చిపోలేను. ప్రపంచంలో ఏ రంగంలో ఉన్నవారైనా, ఎంత గొప్పవారైనా తమ టీచర్లను గౌరవిస్తూ ఉంటారని మంత్రి లోకేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, రాష్ట్ర మానవవనరుల శాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# తిరుమలలో భక్తుల కోసం

# విప్లవాత్మక సదుపాయాలు





- ఆధునిక సాంకేతికతతో రద్దీ నియంత్రణ
- కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సమగ్ర పర్యవేక్షణ
- వేంకటాద్రి నిలయం వసతి సముదాయం ప్రారంభం
- టీటీడీ సేవల్లో కొత్త మైలురాయి
- శ్రీవారి దర్శనానికి వేగవంతమైన క్యూలైన్ నిర్వహణ
- ప్రకృతి పరిరక్షణపై ప్రత్యేక దృష్టి
- 6,000 కెమెరాల సాయంతో పర్యవేక్షణ
- ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి ప్రారంభించిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

**తిరుమల, సెప్టెంబరు 25(ఎల్లో సింగం) :**

శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు నూతన వసతి సముదాయం అందుబాటులోకి వచ్చింది. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు భక్తుల కోసం నిర్మించిన నూతన వసతి సముదాయం వేంకటాద్రి నిలయాన్ని ప్రారంభించారు. ఈ పిలిగ్రిమ్స్ అమెనిటీస్ కాంప్లెక్సు-5ను రూ.102 కోట్ల వ్యయంతో టీటీడీ నిర్మించింది. ఎలాంటి ముందస్తు బుకింగ్ లేకుండా తిరుమల వచ్చిన భక్తులకు వసతి కల్పించేందుకు నూతన వసతి సముదాయాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఒకేసారి 4 వేల మంది భక్తులకు ఉచిత వసతి సౌకర్యం కల్పించేలా దీన్ని సిద్ధం చేశారు. 16 డార్మిటరీలు, 2400 లాకర్లు, 24 గంటలూ వేడినీటి సదుపాయం తదితర సౌకర్యాలతో ఈ పిలిగ్రిమ్స్ అమెనిటీస్ సెంటర్-5ను తీర్చిదిద్దారు. ఒకేసారి 80 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకునేందుకు వీలుగా కల్యాణ కట్టను కూడా ఈ పీఏసీ-5 ప్రాంగణంలో టీటీడీ ఏర్పాటు చేసింది. ఒకేసారి 1400 మంది భక్తులు భోజనం చేసేందుకు వీలుగా ఈ కాంప్లెక్సులో రెండు భారీ డైనింగ్ హాళ్లను కూడా అందుబాటులో ఉంచారు. ఈ వసతి సముదాయాన్ని ప్రారంభించిన అనంతరం ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో కలిసి సీఎం చంద్రబాబు భవనాన్ని పరిశీలించారు. వసతి గృహం బుకింగ్ కౌంటర్లోకి వెళ్లిన సీఎం, ఉపరాష్ట్రపతి బుకింగ్ జరుగుతున్న విధానాన్ని తెలుసుకున్నారు. ఓ భక్తురాలికి తొలి వసతి బుకింగ్ టోకెన్‌ను సీఎం చంద్రబాబు అందించారు. ఈ ప్రాంగణంలోనే ఏర్పాటు చేసిన వేస్ట్ కలెక్షన్ యంత్రాన్ని ఉపరాష్ట్రపతి, ముఖ్యమంత్రి ఆసక్తిగా పరిశీలించారు. తిరుమల పోటులో ప్రసాదం తయారీ కోసం వినియోగించేందుకు ఏఐ ఆధారిత సాంకేతికతతో అందుబాటులోకి తెచ్చిన కొత్త సార్టింగ్ యంత్రాలను ప్రారంభించారు. ఈ యంత్రాల సాయంతో ప్రసాదంలో నాణ్యత పెంచడంతోపాటు... తక్కువ సమయంలో ఎక్కువ ప్రసాదాన్ని సిద్ధం చేసే అవకాశం కలుగుతుందని అధికారులు వివరించారు.

## టెక్నాలజీతో క్యూలైన్ల నిర్వహణకు ఐసీసీ సెంటర్

శ్రీవారి దర్శనం కోసం భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేలా అత్యుత్తమ విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. వైకుంఠం క్యూకాంప్లెక్సులో నూతనంగా నిర్మించిన అధునాతన ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సీఎం ప్రారంభించారు.



ఈ కమాండ్ సెంటర్ లో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, క్వాంటమ్ రెడీ అనలిటిక్స్ వంటి అత్యాధునిక టెక్నాలజీలు వినియోగించబడ్డాయి. 6,000 సీసీ కెమెరాలు, 3డీ మ్యాపింగ్, రెడ్ స్పాట్స్ గుర్తింపు వంటి వ్యవస్థల ద్వారా తిరుమలలో భద్రత, రద్దీపై సమగ్రమైన పర్యవేక్షణ చేపట్టనున్నారు.

అలిపిరి నుంచి శ్రీవారి ఆలయం వరకు భక్తుల క్యూలైన్లలో రద్దీని క్రమబద్ధీకరించడమే కాకుండా, స్వామివారి దర్శనం వేళలపై రియల్ టైమ్ సూచనలు అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు శ్రీవారి వైభవం, ఆలయ చరిత్రపై వీడియోలు ప్రదర్శించాలని సీఎం సూచించారు.

ఇంకా, టీటీడీ పరిపాలనలో ఉన్న అన్ని దేవాలయాలను ఈ కమాండ్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని, భద్రత, రద్దీ, సేవల నిర్వహణను సమగ్రంగా పర్యవేక్షించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రస్తుతం గంటకు 4500 మంది భక్తులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారని అధికారులు సీఎంకు వివరించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం రెడీ అనలటిక్స్, మెషీన్ లెర్నింగ్ సాయంతో వేంకటేశ్వరుని దర్శనం కోసం నిరీక్షణలో ఎంత మంది భక్తులు ఉన్నారో గుర్తించి అందుకు అనుగుణంగా క్యూలైన్ నిర్వహణ చేపడతామని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం... గంటకు 5500 మంది వరకూ భక్తులు శ్రీవారిని దర్శించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే భక్తులు వేచి ఉండే క్యూ కాంప్లెక్సులు, కంపార్టెమెంట్లల్లో భక్తి భావన పెంపొందించేలా ఆధ్యాత్మిక వీడియోలను, శ్రీవారి చరిత్రను ప్రదర్శించాలని ఆదేశించారు. తిరుమల కొండపైకి నిషేధిత వస్తువులు తీసుకురాకుండా అలిపిరి వద్దే నిలువరించేలా ఈ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచే టెక్నాలజీ సాయంతో పర్యవేక్షించాలని ఆదేశించారు. తిరుమల కొండను అత్యంత పరిశుభ్రంగా ఉంచడంతోపాటు.. సుందరంగా కన్పించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఈ మేరకు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలన్నారు. తిరుమల గిరుల్లో ఎక్కడైనా అపరిశుభ్ర వాతావరణం కన్పిస్తే వెంటనే అలెర్ట్ చేసి... ఆ చెత్తను తొలగించేలా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇక గ్రీనరీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఏడుకొండలపై 90 శాతానికి పైగా గ్రీనరీ ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేష్, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు, టీటీడీ బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ తదితరులు పాల్గొన్నారు.







# న్యాయం గెలిచింది ప్రజల నమ్మకమే మా శక్తి!



- తప్పుడు కేసుల పర్వం ముగిసింది నిజం ఇప్పుడు మాట్లాడుతోంది
- డ్రోన్ల నిఘా నుంచి తిరుమల పూజ వరకు నాయకత్వం నిలబడింది
- ఫ్యాక్షన్ రాష్ట్రం నుంచి శాంతి రాష్ట్రం దిశగా టీడీపీ మార్గదర్శనం
- 2019-24: అరాచక పాలనకు అద్దం పట్టిన చీకటి కాలం
- ఫ్యాక్షన్ సీమను శాంతి సీమగా మార్చిన నాయకత్వం టీడీపీదే
- చట్టం ముందు ఎవ్వరూ మినహాయింపు కాదు
- రౌడీయిజానికి నో - చట్ట పాలనకే మా కమిట్మెంట్
- ఫేక్ న్యూస్ యుద్ధానికి ఎండ్ గేమ్ ప్రారంభం చర్యలు మొదలయ్యాయి
- మహిళలపై నేరాలపై మెరుపు స్పందన - శక్తి టీంలతో భద్రత హామీ
- శాసనసభలో సీఎం చంద్రబాబు

**అమరావతి, సెప్టెంబర్ 25(ఎల్లో సింగం):**

గత పాలకుల అరాచకానికి ప్రజలతోపాటు తానూ బాధితుడినేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. తప్పుడు కేసులతో వేధించడానికి అరెస్టు చేసి జైల్లో పెట్టారనీ... జైల్లో కూడా తన కదలికలు చూడ్డానికి డ్రోన్ ఎగరేశారనీ గుర్తు చేశారు. గురువారం శాసనసభలో శాంతిభద్రతల అంశంపై స్వల్పకాలిక చర్చలో పాల్గొన్న ముఖ్యమంత్రి.. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి –సామాజిక మాధ్యమాల అంశంపై ప్రసంగించారు. "గత ప్రభుత్వహయాంలో ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడిపై అత్యాచారయత్నం కేసులు పెట్టారు. ప్రస్తుత స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ గత పాలకులు పెట్టిన కేసుల బాధితులే. నాపై 17 కేసులు పెట్టి వేధించారు. ఇది అరాచకానికి పరాకాష్ట. యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి లోకేశ్ ప్రజలను కలిస్తే కేసులు పెట్టారు. అంగళ్లులో నాపై దాడి చేయించి, మళ్లీ నాపైనే కేసులు పెట్టారు. ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు తొలగించి వేధించారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్న అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన రెడ్డి, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి.. ఇలా నేతలపై కేసులుపెట్టి వేధించారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసినప్పుడు ఆయనను ఏం చేస్తారోననే ఆందోళన వెంటాడింది. గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే. అమరావతి రైతులు, మహిళలు రాజధాని కోసం పోరాడుతుంటే బాత్‌రూమ్‌లపై డ్రోన్లు ఎగరేశారు. అమరావతి రైతులు చేపట్టిన న్యాయస్థానం నుంచి దేవస్థానం పాదయాత్రకూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారు. గత పాలకుల అరాచకాలు భరించలేక పారిశ్రామికవేత్తలు కూడా రాష్ట్రంనుంచి పారిపోయారు. అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయారు. రాజకీయాల నుంచే తప్పుకున్నారు. చివరకు సింగపూర్ ప్రభుత్వంపైనా అభాండాలు వేసి ప్రాజెక్టునుంచి వైదొలిగేలా చేశారు. 2019–24 వరకూ రాష్ట్రం తీవ్రస్థాయిలో అరాచకాలను భరించింది. గత పాలకులు టీడీపీ కార్యాలయంపైనా దాడికి తెగబడ్డారు" అని సీఎం చంద్రబాబు భయానకమైన చరిత్రను గుర్తు చేశారు.

### మేం కక్షసాధింపు రాజకీయాలు చేయం

"బాధ్యత కలిగిన నాయకుడిని కాబట్టే ప్రజలు నన్ను నాలుగోసారి ఎన్నుకున్నారు. కక్ష సాధింపు రాజకీయాలు చేస్తే అధికారంలోకి వచ్చిన మొదటి రోజునే అరెస్టు చేసి ఉండేవాళ్లం. గతంలో సీఎంగా ఉండగా అలిపిరి వద్ద నక్సల్స్ 23 క్లైమోర్ మైన్లు బ్లాస్ట్ చేశారు. అలాంటి పరిస్థితులనుంచి బయటపడి నిన్న మళ్లీ తిరుమల శ్రీవారికి సీఎంగా 14వసారి పట్టువస్త్రాలు సమర్పించాను. రాజకీయ, ఆర్థిక, సామాజిక, సమస్యల గురించి నక్సల్స్‌కు నచ్చచెప్పే ప్రయత్నం చేస్తే.. నాపై క్లైమోర్‌మైన్స్ పేల్చారు. రాష్ట్ర భవిష్యత్ కోసం నా ప్రాణాలు త్యాగం చేయడానికైనా సిద్ధపడ్డాను. రాయలసీమలోనూ కరడుగట్టిన ఫ్యాక్షన్ రాజకీయాలను రూపు మాపాం. టీడీపీ తీసుకున్న విధానాలవల్లే రాయలసీమలో ఇప్పుడు ఫ్యాక్షన్ లేదు. ఉమ్మడి రాష్ట్రంలో మతవిద్వేషాలనూ సమర్థవంతంగా కట్టడి చేశాం. గత పాలకుల హయాంలో ఇబ్బందులు ఎదుర్కొన్న ఎమ్మెల్యేల ఆవేశానికీ అర్థం ఉంది. అయితే వారు ప్రవర్తించిన విధంగానే మనమూ ప్రవర్తించకూడదు. తప్పుచేసిన ఎవరికైనా శిక్ష తథ్యం. చట్టప్రకారం ప్రభుత్వం వ్యవహరిస్తుంది. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదు. స్వర్ణాంధ్ర–2047 విజన్‌కు అనుగుణంగా ఏపీ ముందుకెళ్లాలి. అగ్రస్థాయి రాష్ట్రంగా ఏపీ ఉండాలి" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

### సోషల్ మీడియాలో ఫేక్ ప్రచారం కట్టడికి చర్యలు

"సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు సాగిస్తూ.. ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠినంగా చర్యలు తప్పవు. గత పాలకుల హయాంలో అధికారులపై ఒత్తిడి తెచ్చి పోలీసు వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించారు. కూటమి అధికారంలోకి వచ్చిన సమయం నుంచీ ఒక్కొ వ్యవస్థనూ సరిదిద్దుకుంటూ వస్తున్నాం. నేరస్థులకు అండగా ఉండే రాజకీయాలను నేను ఇంతవరకూ చూడలేదు. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులను బయటపెట్టాలి. వారి ముసుగు తీస్తే ప్రజలే అర్థం చేసుకుంటారు. నిద్ర లేచినప్పటి నుంచి నిద్ర పోయే వరకూ జాగ్రత్తగా ఉండే నాపై కూడా సామాజిక మాధ్యమాల్లో ఫేక్ పోస్టులు పెడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా పేటియం బ్యాచ్‌లను పెట్టి పెద్దఎత్తున ఫేక్ న్యూస్ ప్రచారం చేయిస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. అధికారం పోయాక మరోలా ప్రవర్తిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా తీవ్రస్థాయిలో వేధింపులు చేస్తున్నారు. వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ వ్యవహారంపై క్యాబినెట్ సబ్ కమిటీ వేశాం. ఫేక్ ప్రచారాలు చేసే నేరస్తులు ప్రపంచంలో ఎక్కడున్నా తీసుకువస్తాం. మహిళలపై కించపరిచేలా పోస్టులుపెట్టి వేధింపులకు పాల్పడుతున్నారు. ఈ తరహా నేరాలపై సీరియస్‌గా వ్యవహరిస్తాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు.

### క్రిమినల్స్‌తో కలిసిపోయి ముఖ్యమంత్రికే నోటీసులా?

"వివేకా హత్య తర్వాత క్రైమ్ సీన్‌లో సీఐ శంకరయ్య ఉన్నారు. సీఎంకు నోటీసులు పంపించటమంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. నేరం జరిగినప్పుడు సీన్ ఆఫ్ అఫెన్సులో సీఐగా విధులు నిర్వహించి నేరం జరిగిన ప్రాంతాన్ని రక్షించాలి. కానీ క్రిమినల్స్‌తో కలిసిపోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించేస్థాయికి సీఐ శంకరయ్య చేరుకున్నారు. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా నన్నూ ఏమార్చారు. అక్కడున్న రక్తాన్ని శుభ్రం చేశారు. ఏమీ తెలియని వారిలా అమాయకంగా వచ్చి స్టేట్‌మెంట్ ఇచ్చారు. చివరకు గుండెపోటు కాదు గొడ్డలి పోటు అని తేలింది. ఫేక్ రాజకీయాలకు ఇది ప్రత్యక్ష ఉదాహరణ. రాజకీయంగా చాలామందిని ఎదుర్కొన్న నేను ఇప్పుడు నేరస్తుల్ని ఎదుర్కోవాల్సి వస్తోంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రౌడీ రాజకీయాలు చెల్లవు

"పొగాకు రైతుల్ని పరామర్శించడానికి వెళ్లి సినిమా డైలాగులు మాట్లాడారు. మహిళలను కించపరిచేలా పోస్టింగులు పెట్టి అవమానించారు. సింగయ్యను కారు కింద తొక్కించేసి తిరిగి బురదజల్లే ప్రయత్నం చేశారు. కనీసం మానవత్వం లేకుండా పొదల్లోకి విసిరేసి వెళ్లిపోయారు. తిరిగి మృతుడి భార్యతో అసత్యాలు చెప్పించారు. తన భర్త జగన్ కారు కిందపడి చనిపోలేదు, పోలీసులు అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని ప్రకటన చేయించారు. మామిడి రైతులను పరామర్శించడానికి వెళ్లి రోడ్డుపై మామిడికాయలను ట్రాక్టర్లతో తొక్కించారు. రౌడీ రాజకీయాలకు ఇది ప్రత్యక్ష ఉదాహరణ. కూటమి ప్రభుత్వంలో రౌడీ రాజకీయాలు చేయాలంటే కదరదు' అని సీఎం స్పష్టం చేశారు.

### మహిళలపై నేరాలను కట్టడి చేశాం

"మహిళలపై రాష్ట్రంలో నేరాలు తగ్గాయి. గతంతో పోల్చుకుంటే 4.84 శాతంమేర మహిళలపై నేరాలు తగ్గాయి. వరకట్న మరణాలు 43శాతం తగ్గాయి. మహిళా హత్యలు 15శాతం తగ్గాయి. మహిళా ఆత్మహత్యలు 59 శాతం తగ్గాయి. మహిళలపై సైబర్ వేధింపులు 17 శాతం తగ్గాయి. వరకట్న వేధింపులు 25శాతం తగ్గాయి. మహిళలపై నేరాలకు పాల్పడ్డ వారిలో 343 మందికి శిక్షలు పడ్డాయి. ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే అదే వారికి చివరి రోజవుతుందని హెచ్చరిస్తున్నాం. మహిళలపై నేరం జరిగితే కేవలం 8–10 నిముషాల్లోపే ఘటనా స్థలికి చేరుకునేలా చర్యలుచేపట్టాం. శక్తి టీమ్‌లను ఏర్పాటుచేసి మహిళల రక్షణపట్ల చర్యలు చేపడుతున్నాం.సెక్సువల్ అఫెండర్లపైనా రౌడీషీట్లను ఓపెన్ చేస్తాం. ఆన్ లైన్‌లోనూ నేరస్తుల ఫోటోలు పెడతాం. రాష్ట్రంలో ఓ ఉద్యమంగా డ్రగ్స్ నియంత్రణ కార్యక్రమాలు చేపడుతున్నాం. ఈగల్ టాస్క్ ఫోర్సు ద్వారా గంజాయి, మాదక ద్రవ్యాలను కట్టడి చేస్తున్నాం. రాష్ట్రంలో గంజాయిని జీరో కల్టివేషన్ స్థాయికి తీసుకువచ్చాం. అయితే పొరుగు రాష్ట్రాలనుంచి కొంతమేర అక్రమంగా రవాణా అవుతోంది. రాష్ట్రంలో సైబర్ ఫ్రాడ్స్ కోట్లలో నష్టపోతున్నారు. బాగా చదువుకున్న వ్యక్తులు కూడా సైబర్ ఫ్రాడ్స్ ఉచ్చులో పడి డబ్బు నష్టపోతున్నారు. సైబర్ క్రైమ్స్, ఫ్రాడ్స్ ఉచ్చులో పడొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. సైబర్ క్రైమ్ నియంత్రణకు ప్రత్యేకంగా కార్యాచరణ చేపట్టాం. ఫోరెన్సిక్స్‌ను కూడా బలోపేతం చేస్తున్నాం. శాంతిభద్రతల విషయంలో ఎప్పుడూ రాజీ పడలేదు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# అసెంబ్లీలో నూతన అనెక్స్ భవనం

**- 3.57 కోట్లతో ఆధునిక సదుపాయాలతో నిర్మాణం**

**- ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు**




అమరావతి,25 సెప్టెంబరు:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన వ్యవస్థ ప్రాంగణంలో నిర్మించిన అనెక్స్ భవనాన్ని గురువారం రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మంత్రులు పయ్యావుల కేశవ్,పి.నారాయణలతో కలిసి ప్రారంభించారు.అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్లో స్పీకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ఈభవనాన్ని అన్ని హంగులతో పునరుద్ధరించేందుకు సుమారు 5కోట్ల రూ.లు వ్యయం అవుతుందని అంచనా వేయగా ఈ–టెండరింగ్ విధానం ద్వారా కేవలం 3కోట్ల 57 లక్షల రూ.లకే నిర్మించడం జరిగిందని తెలిపారు.

ఈభవనం గ్రౌండ్ ఫ్లోర్లో మీడియా సమావేశాలకు వీలుగా సుమారు 100 మంది మీడియా ప్రతినిధులు కూర్చునే విధంగా మీడియా హాల్,ఈహాల్ ను ఆనుకుని డైనింగ్ హాల్,కిచెన్ నిర్మించామన్నారు.అదే విధంగా మొదటి అంతస్తులో ప్రభుత్వ చీఫ్ విప్ సహా 16 మంది ప్రభుత్వ విప్ ల చాంబర్లను,ఒక వెంయింటింగ్ హాల్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈభవనంలో నిర్మాణాలను సకాలంలో కల్పించేందుకు రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పి.నారాయణ,రాష్ట్ర ఆర్థిక మరియు శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ ఎంతో సహకరించారని అదే విధంగా అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్,సిఆర్డిఏ అధికారులు నిరంతరం పర్యవేక్షించారని వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు.

రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పి.నారాయణ మాట్లాడుతూ 5కోట్ల రూ.లు అవుతుందన్న భవనాన్ని 3కోట్ల 57 లక్షలకే ఆధునిక సౌకర్యాలతో నిర్మించడం జరిగిందన్నారు.రాష్ట్ర ఆర్థిక మరియు శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ 5కోట్లు అవుతుందన్న ఈభవనాన్ని 3కోట్ల 57 లక్షలకే నిర్మించడం ఈ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనంగా ఈభవనం నిలుస్తుందన్నారు.ఏఅంశంలోను వృధా చేయకూడదనే లక్ష్యంతో ఈభవనాన్ని పారదర్శకంగా నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విఫ్ జివి.ఆంజనేయులు,అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్,ప్రభుత్వ విప్ లు దాట్ల సుబ్బరాజు, రెడ్డప్పగారి మాధవి, కాలవ శ్రీనివాసులు,బెందాళం అశోక్, శ్రీనివాస్, తంగిరాల సౌమ్య,పిజివిఆర్ నాయుడు,యార్లగడ్డ వెంకట్రావు,ధామస్,అరవ శ్రీధర్,తోట జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# పసుపుపచ్చ రంగు కాత్యాయిని అమ్మవారికి ఎంతో సంతోషం .. ఆనందం...శుభ ప్రదం

**- దసరాఉత్సవాల్లోభాగంగా 4రోజు కాత్యాయిని దేవి అవతారం...**

**- మహిళా మంత్రులు, ఎమ్మెల్యే లంతా పసుపు రంగు దుస్తులు ధరించి అసెంబ్లీకి హాజరు.**



పుట్టపర్తి:(ఎల్లో సింగం)
దేవి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా నాలుగవ రోజు శ్రీ కాత్యాయనీ దేవి ఆరాధన సందర్భంగా రాష్ట్ర మహిళా ప్రజా ప్రతినిధులందరూ గురువారం పసుపు రంగు దుస్తులను ధరించి అసెంబ్లీకి హాజరయ్యారు. నవరాత్రి వేడుకల్లో భాగంగా పసుపు రంగు దుస్తులు ధరించడం నవరాత్రి వేడుకల్లో భాగంగా పసుపు రంగు దుస్తులు ధరించడంవల్ల సంతోషం, ఆనందం, శుభం లభిస్తాయని మన పూర్వీకులు చెప్పిన మాటలను ఇప్పటి నవరాత్రి వేడుకల్లో భాగంగా పసుపు రంగు దుస్తులు ధరించడం వల్ల సంతోషం, ఆనందం, శుభం లభిస్తాయని మన పూర్వీకులు చెప్పిన మాటలను ఇప్పటి మహిళా ఎమ్మెల్యేలు అక్షరాల పాటించించారు. శరన్నవ రాత్రులు సందర్భంగా నిత్యం అమ్మ వారికి ఇష్టమైన రంగుల్లోనే మహిళా మంత్రులు సవితా ,గుమ్మడి సంధ్యారాణి ,ఎమ్మెల్యేలు పల్లె సింధూర రెడ్డి పరిటాల సునీత బండారు శ్రావణి మిర్యాల శిరీష దేవి, ,గల్లా మాధవి, రెడ్డప్పగారి మాధవి ,భూమా అఖిలప్రియ ,అదితి విజయలక్ష్మి ,నాగ మాధవి ,గౌతు శిరీష, దివ్య ,గౌతు చరిత ,చౌడేశ్వరి ,పసుపు రంగు దుస్తులు ధరించి అసెంబ్లీ కి రావడం అందరిని ఆకట్టుకుంది. ఇలా రోజు మహిళా ఎమ్మెల్యేలు క్రమం తప్పకుండా దుర్గా దేవి నవరాత్రుల సమయంలో ఇష్టమైన దుస్తుల్లో అసెంబ్లీకి హాజరుకావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఈ మహిళా ఎమ్మెల్యేలు పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సాదర వీడ్కోలు పలికిన తుడా ఛైర్మెన్



తిరుపతి సెప్టెంబర్ 25(ఎల్లో సింగం)
రెండు రోజుల పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్థానిక తాజ్ హోటల్ సమీపంలోని హెలిప్యాడ్ వద్ద సాదర వీడ్కోలు లభించింది. తుడా చైర్మన్, టిటిడి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మంత్రి లోకేష్ సాధర వీడ్కోలు పలికారు.తుడా పరిధిలోని పలు ప్రాజెక్టులకు సంబంధించిన వివరాలను ముఖ్యమంత్రి అందించారు.

# ఎన్ని అడ్డంకులు సృష్టించినా మెగా డీఎస్సీని ఆపలేకపోయారు

**- ఇది ఇచ్చిన మాటనిలబెట్టుకున్న ప్రభుత్వం**

**- డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- మంత్రి నారా లోకేష్ వలనే ఇంత వేగంగా ప్రక్రియ జరిగిందన్న దగ్గుపాటి**






అనంతపురం, :(ఎల్లో సింగం)
ఎన్ని అడ్డంకులు సృష్టించినా వైసీపీ నాయకులు మెగా డీఎస్సీని ఆపలేకపోయారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అమరావతిలోని సచివాలయం సమీపంలో జరిగిన మెగా డీఎస్సీ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం గురువారం సాయంత్రం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువురు డిఎస్సీకి ఎంపిక కావడంతో వారికి ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గత ఆరేళ్లుగా మెగా డీఎస్సీ కోసం ఎంతోమంది నిరుద్యోగులు వేచి చూస్తున్నారని.. వారి కల ఇప్పటికి సహకారమైందన్నారు. ప్రభుత్వంలో నిరుద్యోగులకు మాయమాటలు చెప్పి మోసం చేశారన్నారు. కనీసం ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదని విమర్శలు చేశారు. కానీ ఎన్నికల ముందు మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో కచ్చితంగా ఒక మెగా డీఎస్సీ తోనే మీ ముందుకు వస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే 15 వేలకు పైగా పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి రాగానే తొలి సంతకం మెగా డీఎస్సీ పైన పెట్టారన్నారు. కానీ మెగా డీఎస్సీ పూర్తయితే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్న ఉద్దేశంతో వైసిపి పరోక్షంగా కోర్టు కేసుల ద్వారా అడ్డుకోవాలని చూసిందన్నారు. 150 రోజుల్లో 150 కేసులు వేసిన మెగా డీఎస్సీని ఆపలేకపోయారన్నారు. మంత్రి నారా లోకేష్ డీఎస్సీ పై ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ప్రక్రియను పూర్తి చేశారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 15 డీఎస్సీలు జరిగితే టీడీపీ హయాంలోనే 14 జరిగాయన్నారు. టీడీపీ హయాంలో 2 లక్షల మంది టీచర్లను నియమించారంటే విద్యకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇస్తున్న ప్రాధాన్యత ఏంటో అర్థమవుతుందన్నారు. వైసీపీలో లాగా విద్యను రాజకీయం చేయకుండా మంత్రి నారా లోకేష్ ప్రత్యేక సంస్కరణలతో మార్పులు తీసుకొస్తున్నారన్నారు. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించేలాగా చర్యలు తీసుకుంటామని.. నవంబర్లో మరోసారి టెట్ నిర్వహిస్తామని మంత్రి నారా లోకేష్ చేసిన ప్రకటనపై ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

# శరన్నవరాత్రి మహోత్సవాల బంధోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన డి.జి.పి.హరీష్ కుమార్ గుప్తా

## కమాండ్ కంట్రోల్ నుండి సి.సి.కెమెరాల ద్వారా బందోబస్త్ ఏర్పాట్లను వివరించిన పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.

విజయవాడ, (ఎల్లో సింగం)
శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని అమ్మవారి దర్శనంలో సామాన్య భక్తులకే పెద్దపీట వేయడమే లక్ష్యంగా చేసుకుని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., అన్ని శాఖలను సమన్వయం చేసుకుని ఆధునిక టెక్నాలజీని ఉపయోగించుకుని పటిష్టమైన పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ నేపథ్యంలో ఈ రోజు రాష్ట్ర డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్.ఆధునికంగా ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ ను పరిశీలించడం జరిగింది. ఈ నేపథ్యంలో దసరా మరియు విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలకు సంబంధించిన బందోబస్త్ ఏర్పాట్లపై పోలీస్ కమాండ్ కంట్రోల్ నుండి పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సి.సి.కెమెరాల ద్వారా బందోబస్త్ ఏర్పాట్లను గురించి, కొత్తగా ఏ.ఐ.ఆధారిత కెమెరాల ఏర్పాటు గురించి, రద్దీ బందోబస్త్ ఏర్పాట్లపై పోలీస్ కమాండ్ కంట్రోల్ నుండి పరిసర ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సి.సి.కెమెరాల ద్వారా బందోబస్త్ ఏర్పాట్లను గురించి, కొత్తగా ఏ.ఐ.ఆధారిత కెమెరాల ఏర్పాటు గురించి, రద్దీ పెరిగిన సమయంలో తీసుకునే చర్యల గురించి, హోల్డింగ్ ఏరియాల గురించి, ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్ల గురించి పోలీస్ కమీషనర్ రాష్ట్ర డి.జి.పి. హరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్.కి వివరించడం జరిగింది. బందోబస్త్ ఏర్పాట్లపై డి.జి.పి. సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా ఎక్కడా ఎటువంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరిస్తూ బందోబస్త్ విధులు నిర్వహించే విధంగా చేయాలని సూచనలు చేశారు. దసరా మరియు విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు.



# శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్

తిరుపతి,సెప్టెంబర్ 25(ఎల్లో సింగం)

భారత ఉప రాష్ట్రపతి రాధాకృష్ణన్ గురువారం మధ్యాహ్నం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న ఉపరాష్ట్రపతికి అర్చకులు సంప్రదాయబద్ధంగా పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆయన ఆలయంలోని ధ్వజస్తంభానికి మొక్కుకుని శ్రీ పద్మావతి అమ్మవారిని .ఆయన ఆలయంలోని ధ్వజస్తంభానికి మొక్కుకుని శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వాద మండపంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, జేఈవో వీరబ్రహ్మం అమ్మవారి ప్రసాదాలు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో





రాష్ట్రమంత్రులుఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్య ప్రసాద్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, టీటీడీ బోర్డు సభ్యులు దివాకర్ రెడ్డి,రామ్మూర్తి,జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, సీవీఎస్వో మురళీకృష్ణ, తిరుచానూరు ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్,ఇతరఅధికారులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తి ఉన్నత శిఖరాలను చేర్చింది

## సిపిఐ సమితి సభ్యుడిగా ఎస్కేసాబీర్ పాషని

- విద్యార్థి ఉద్యమనాయకుడిగా జీవన ప్రస్థానం
- పోరాట పటిమతో రాటు తేలిన ఉద్యమ నేత
- మర్రి గోపికృష్ణ తూముల శ్రీనివాస్ మండల రాజు సిపిఐ కొత్తగూడెం నేతలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్. జిల్లాభారతకమ్యూనిస్టుపార్టీ(సిపిఐ) జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాష,నుపంజాబ్ రాష్ట్రంలోని చండీగఢ్ ప్రాంతంలో జరిగిన జాతీయ మహాసభలు ముగింపు రోజున జాతీయ సమితి సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కమిటీలో తెలంగాణ రాష్ట్రా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాష ను తొలిసారిగా జాతీయ సమితిలోకి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయం అంటూ రామవరం సిపిఐ బ్రాంచికార్యదర్శి మర్రి గోపికృష్ణ,కొత్తగూడెం 2 టౌన్పరిధిప్రజాసంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల శ్రీనివాస్, రామవరం ఆరు డివిజన్ల కార్యదర్శి మండల రాజు,సంయుక్త ప్రకటనలో అభినందనలు తెలియజేశారు, తెలంగాణ రాష్ట్ర సిపిఐకార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆశీస్సులతో ఇంతింతై వటుడింతై అన్నట్టుగా ఆయన అడుగుజాడల్లో అనేక ఉద్యమాలలో రాటుదేలిన నాయకుడిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి గానే కాక ఇటీవల తెలంగాణ రాష్ట్రానికి కార్యవర్గ సభ్యునిగా ఎన్నిక కాబడి పార్టీని ప్రజాసంఘాలను బలువపేతం చేయడంలో తనదైన శైలిలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సహచరత్వంలో పార్టీని విస్తరించడంలో రాటు తేలిన నాయకుడిగా పేరు ఎన్నిక గల ఎస్కే సాబీర్ పాషా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నియోజకవర్గ పరిధిలో గల ఆళ్లపల్లి గుండాల ప్రాంతంలో సామాన్య మధ్యతరగతి కుటుంబంలో జన్మించి ఏ.ఐ.ఎస్.ఎఫ్.విద్యార్థి ఉద్యమ నాయకుడిగా విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమ నేతగా తన రాజకీయ జీవన ప్రస్థానాన్ని కొనసాగిస్తూ కొత్తగూడెం పట్టణం సిపిఐ కార్యదర్శిగా పదవీ బాధ్యతలు చేపట్టి అనతి కాలములోనే కమ్యూనిస్టు పార్టీని విస్తరింపార్టీనిలక పాత్ర పోషిస్తూ కూనంనేని సాంబశివరావు నాయకత్వంలో పార్టీని ప్రజాసంఘాలను బలోపేతం చేస్తూ కొత్తగూడెం మున్సిపాలిటీకి మూడవసారి జరిగిన ఎన్నికల్లో రామవరం పదవ వార్డు నుండి అత్యధిక ఓట్ల మెజారిటీతో కౌన్సిలర్ గా గెలిచి వైస్ చైర్మన్ పదవి బాధ్యతలు చేపట్టి కొత్తగూడెం మున్సిపాలిటీకి పాలకవర్గానికి తనదైన శైలిలో సేవలు అందిస్తూ మున్సిపాలిటీ అభివృద్ధికి చేయూత నిస్తూ 2009లో కొత్తగూడెం నియోజకవర్గానికి కార్యదర్శిగా బాధ్యతలు చేబుని అదే సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా శాసనసభ కు జరిగిన ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం సిపిఐ నుండి కూనంనేని సాంబశివరావు విజయం కోసం చాణుక్యజివ్యూహరచనలతో పనిచేస్తూ విజయం సాధించడం 1962 తర్వాత మరల 2009లో అంటే 47 ఏళ్ల తర్వాత కొత్తగూడెంలో ఎర్ర జెండాకు జీవం పోయటంలో కీలక భూమిక పోషిస్తూ ఎమ్మెల్యే గా కూనంనేని సాంబశివరావు గెలిపించడంలో అహర్నిషాలు శ్రమిస్తూ కార్యకర్తలను పార్టీని క్రమశిక్షణ మార్గంలో నడిపిస్తూ విజయం సాధించాడు 2014లో జరిగిన ఎన్నికల్లో తెలంగాణ ఆవిర్భావ ప్రభావం టిఆర్ఎస్ విజయానికి కారణమైనప్పటికీ ఒక్క ఊరు దీక్షతో మళ్లీ సిపిఐ విజయ లక్ష్యమే ధ్యేయంగా



మున్సిపాలిటీ. ఎంపీటీసీ. జడ్పిటిసి లలో. గ్రామపంచాయతీ ఎన్నికలలో అత్యధిక సీట్లు కైవసం చేసుకోవడంలో కూనం నేని సాంబశివరావు తో పాటు సాబీర్ పా ష అహర్నిశలు శ్రమించడం ఆ పార్టీకి విజయాన్ని కట్ట పెట్టిందిఅంటూ మర్రి గోపికృష్ణ తూముల శ్రీనివాస్ మండల రాజులు అభివర్ణించారు, కామ్రేడ్ సాబీర్ పాషప్రజా సంఘాల నిర్మాణంలో పార్టీని విస్తరించడంలో రాటుదేలుతూ 2023లో అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మిత్ర పక్షాలతో పొత్తు ఉన్నప్పటికీ కమ్యూనిస్టు పార్టీ విజయానికి ప్రధాన పాత్ర పోషించారు మహోన్నతమైన చరిత్ర కలిగిన కామ్రేడ్ పాషజాతీయ సిపిఐ సమితిసభ్యుడిగా ఎన్నిక కావడం అభినందనీయం అంటూ రామవరం సిపిఐ బ్రాంచ్ కార్యదర్శి మర్రి గోపికృష్ణ కొత్తగూడెం టూ టౌన్ ప్రజాసంఘాల నిర్మాణ కార్యదర్శి తూముల శ్రీనివాస్ రామవరం ఆరు డివిజన్ ల కార్యదర్శి మండల రాజు విప్లవాభివందనాలు తెలియజేశారు, కామ్రేడ్ షాబీర్ పాష ప్రజా సంఘాల నిర్వహణ దక్షకుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా కొత్తగూడెం నియోజకవర్గం ప్రజల మన్ననలు పొందుతూ సిపిఐ పార్టీ శ్రేణులకు ఆత్మీయుడిగా అన్నగా అండగా నిలుస్తూ ఎలాంటి సమస్యల నైనా సునాయాసంగా పరిష్కరిస్తూ చాలామంది నిరుద్యోగులకు ప్రైవేటు రంగంలోఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ యూనియన్ కొమురయ్య వారసత్వాన్ని అందుకున్న కూనంనేని సాంబశివరావు కు నిజమైన వారసుడు ఎస్ కే సాబీర్ పాషా అనడంలో అతియో శక్తి కాదు, ఇంకా ఇంకా కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి కమిటీ జాతీయకార్యక్రమాలలో పాల్గొని పార్టీ అభ్యున్నతి కోసం పాటుపడుతూ ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మర్రి గోపికృష్ణ తూముల శ్రీనివాస్ మండల రాజులు శుభాకాంక్షలు అభినందనల ంతెలియజేశారు,

# కలెక్టరేట్ లో ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : దసరా సంబరాల్లో భాగంగా ఐదవరోజైన అట్ల బతుకమ్మ వేడుకలను గురువారం ఐడిఓసి కార్యాలయ ప్రాంగణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వ్యవసాయ సంఘాలు, సహకార బ్యాంకులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓల ఆధ్వర్యంలో సమిష్టిగా నిర్వహించగా, కార్యాలయ ఆవరణ బతుకమ్మ పాటలతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయ వస్త్రధారణలో సాంప్రదాయ పూల బతుకమ్మలను అలంకరించి, భక్తి శ్రద్ధలతో పూజలు చేసి, బతుకమ్మ చుట్టూ నృత్యాలు చేశారు. అట్ల బతుకమ్మ ప్రత్యేకతగా వివిధ రకాల పిండివంటలు, అట్లతో అలంకరించి బతుకమ్మను తయారు చేయడం సంప్రదాయంగా కొనసాగుతుందని మహిళలు వివరించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అనేది తెలంగాణ ఆడబిడ్డల సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, పూల పండుగను తరతరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని అన్నారు. ఇలాంటి పండుగలు మహిళల ఐక్యతకు, సాంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకలుగా నిలుస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ విద్యా చందన, తహసిల్దార్లు గన్యా , భగవాన్ రెడ్డి, స్వర్ణ



లతా, స్వాతి బిందు, ఐడిఓసి అధికారులు, ఉద్యోగులు, సహకార సంఘాల ప్రతినిధులు, స్థానిక మహిళా సంఘాలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శ్రీ కాత్యాయనిదేవిగా శ్రీ కనకదుర్గమ్మ



ఇంద్రకీలాద్రి, ఎల్లో సింగం

దేవీ మహాత్మ్యంలో దుర్గామాత తొమ్మిది రూపాలలో ఒక రూపం కాత్యాయనీ దేవి. పురాణాల ప్రకారం ఈ అవతారం మహర్షి కాత్యాయనుడు చేసిన దీర్ఘ తపస్సు ఫలితంగా ప్రత్యక్షమైంది. అశుభశక్తుల వినాశనం, సత్యధర్మాల స్థాపన కోసం శక్తి స్వరూపిణి కాత్యాయనీ అవతరించింది.

**కాత్యాయనీఅవతారం – పురాణ విశేషాలు:**
మహిషాసురుడు అనే రాక్షసుడు లోకాలను జయించి, దేవతలను తరిమికొట్టాడు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు అతని మీద యుద్ధం చేయలేకపోయారు. అప్పుడు వారి శక్తులన్నిటినీ సమన్వయించి కాంతి రూపిణిగా కాత్యాయనీని సృష్టించారు. అప్పుడు వారి శక్తులన్నిటినీ సమన్వయించి కాంతి రూపిణిగా కాత్యాయనీని సృష్టించారు. మహర్షి కాత్యాయనుని ఆశ్రమంలోనే ఆమె అవతరిం చిందని చెప్పబడుతుంది. అందువల్ల ఈ అవతారం “కాత్యాయనీ” అనే పేరుతో ప్రఖ్యాతి పొందింది .పురాణగాథల ప్రకారం కాత్యాయనీదేవి సింహవాహనంపై ఆరూఢమై, చతుర్భుజాలతో, ఒక చేతిలో ఖడ్గం, మరొక చేతిలో త్రిశూలం, మూడో చేతిలో కమలం, నాలుగో చేతితో అభయముద్రలో భక్తులకు రక్షణ వాగ్దానం చేస్తుంది. ఆమె దివ్యకాంతి రాక్షససేనలను సమూలంగా నాశనంచేసి,మహిషాసురుని సంహరించింది.

**ఆరాధనలో విశిష్టత:**
శారదా నవరాత్రుల్లో ఆరవ రోజున కాత్యాయనీ అమ్మవారిని పూజించడం ముఖ్యంగా సూచించబడింది. పురాణ వచనాల ప్రకారం ఆమెను ఆరాధించే వారు

**అడ్డంకుల తొలగింపును,**
**వివాహయోగ ప్రాప్తిని,**
**శారీరక–మానసిక ఆరోగ్యాన్ని,**
**ఆధ్యాత్మిక శక్తిని పొందుతారని నమ్మకం.**

ప్రత్యేకించివివాహయోగం ఆలస్యమవుతున్న యువతులు కాత్యాయనీ వ్రతాన్ని ఆచరించితే త్వరితగతిన శుభముహూర్తం లభిస్తుందని స్కాంద పురాణం, మార్కండేయ పురాణం గాథలు సూచిస్తున్నాయి.ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ప్రతి సంవత్సరం నవరాత్రుల నాల్గవ రోజు కాత్యాయనీ అలంకారం ఘనంగా జరుగుతుంది. తెల్లని పట్టు వస్త్రాలలో, సింహవాహనంపై దివ్యరూపంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలివస్తారు. దేవాలయ పరిసరాలు జై కాత్యాయనీ మాతా నినాదాలతో మారుమ్రోగుతాయి.

**పండితుల అభిప్రాయం ప్రకారం**
%“కాత్యాయనీ దేవి శక్తి అవతారం మాత్రమే కాదు, స్త్రీ శౌర్యానికి ప్రతీక. భక్తిలో అచంచల విశ్వాసం ఉంచిన వారికి ఆమె సర్వ రక్షణ ప్రసాదిస్తుంది” అని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.
ఇక నేటి సమాజంలో స్త్రీ శక్తి ప్రాముఖ్యం పెరుగుతున్న సందర్భంలో కాత్యాయనీ అవతారం ఆరాధన మరింత విశిష్టత సంతరించుకుంటోందని పండితులు విశదీకరిస్తున్నారు.

# సి.ఈ.ఆర్ క్లబ్, రుద్రంపూర్ నందు

## స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం



కొత్తగూడెం.భారత ప్రభుత్వ గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ జల శక్తి మంత్రిత్వ శాఖ మరియు మినిస్ట్రీ ఆఫ్ కోల్ ఆదేశాల మరియు మన ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ .సూచనల మేరకు తేదీ.17.09.2025 నుండి తేదీ. 02.10.2025 వరకు సింగరేణి వ్యాప్తముగా నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం లో బాగముగా ఈ రోజు తేదీ: 25.09.2025, గురువారం నాడు సి.ఈ.ఆర్ క్లబ్, రుద్రంపూర్ నందు సామూహిక శ్రమధాన కార్యక్రమం నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు పాల్గొన్నారు.ఈ సంధర్భముగా జిఎం మాట్లాడుతూ తేదీ.17.09.2025 నుండి తేదీ. 02.10.2025 వరకు వరకు సింగరేణి వ్యాప్తముగా అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్ల నందు ఈ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమము నిర్వహించుకుంటున్నామని, అందులో భాగముగా ఈ రోజు దేశమంతటా “ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్” అనే నినాధం తో పరసరాలను పరిశుభ్ర పరచుకోవటానికి శ్రమధాన కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని, ఈ కార్యక్రమములో ప్రతీ ఉద్యోగి స్వచ్ఛందముగా ఈ కార్యక్రమములో భాగస్వామ్యులై ఆఫీసు మరియు గనుల నందు మరియు మన చుట్టూ ఉన్న పరిశుభ్ర పరచుకోవాలని తెలిపారు. ఈ శ్రమధాన కార్యక్రమంలో జిఎం మరియు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఇతర సిబ్బంధితో కలసి సి.ఈ.ఆర్ క్లబ్, రుద్రంపూర్ చుట్టూ ప్రక్కల ప్రదేశాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమం జిఎం తో పాటు ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె.గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఎస్.ఓ.ఎం ఎన్విరాన్మెంట్ టి. సత్యనారాయణ, రమణారెడ్డి మేనేజర్ ఫారెస్ట్రీ, ఎంవిటిసి మేనేజర్ జి.లక్ష్మణ్, ఇంచార్జ్ రెస్క్యూ అనంతరామయ్య, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# నందిగామ లో స్వచ్ఛత హి సేవ, ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమం



నందిగామ : ఎల్లో సింగం

ప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం నందిగామ నుండి మధిర వెళ్లే పెద్ద వంతెన వద్ద స్వచ్ఛత హి సేవ, ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమం కూటమి నేతలతో కలసి పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి అనంతరం మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉండాలని ప్రధాన రహదారిపై చెత్త వలన రాకపోకలు అంతరాయం కలుగుతుందని నందిగామ ను స్వచ్ఛ నందిగామ దిశగా అందరూ కలిసికట్టుగా అడుగులు వేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి లోవరాజు పట్టణ పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ , శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ గారు, కూటమి నాయకులు, శానిటేషన్ కార్యదర్శులు, మున్సిపల్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## అంగన్వాడి , డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం..





అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వెలవర్తిపాడు, మేడికొండూరు మండలంలో గల అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవాలు భాగంగా ఈసీసీ ఈడే కార్యక్రమంలో భాగంగా కేంద్రంలోని పిల్లల యొక్క విద్యా విధానాలపై పరిశీలన చేశామన్నారు అదేవిధంగా పిల్లలు ఎత్తులు,బరువులు తీసి ఏ వయసులో ఎంత బరువు ఉండాలో తల్లులకు వివరించారు. అలాగే బాల్యవివాహాల వలన కలిగే అనర్థాలను తల్లులకు వివరించారు జానీ బేగం. పౌష్టికాహారం లోపంతో ఉన్న పిల్లలకు పౌష్టికాహారం బలంగా అందించాలని తల్లులకు సూచించడంతోపాటు పిల్లలకు న్యూట్రిషన్ ద్వారా చక్కని ఆహారం మరియు అన్ని విధాల ఆరోగ్యంవంతమైన పిల్లలు దేశానికి అవసరం అని అన్నారు. పిల్లలను మూడు సంవత్సరాలు వచ్చిన దగ్గర నుండి ఐదు సంవత్సరాలు నిండే ఆరోగ్యంవంతమైన పిల్లలు దేశానికి అవసరం అని అన్నారు. పిల్లలను మూడు సంవత్సరాలు వచ్చిన దగ్గర నుండి ఐదు సంవత్సరాలు నిండే వరకు అంగన్వాడీలో ఫ్రీ స్కూల్ లోనే ఉంచాలని తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది.తల్లులు అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు పార్లమెంట్ అంగన్వాడి మరియు డ్వాక్రా సాధికారక సంస్థ అధ్యక్షురాలు షేక్. జానీ బేగం అన్నారు.

# యాక్సిడెంట్లను నివారించడానికి డేంజర్ సైన్ బోర్డులను ఏర్పాటు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం పట్టణం గాజులరాం బస్తి 58 వ డివిజన్లో సెంట్రల్ లైటింగ్ కొరకు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నందున యాక్సిడెంట్లు అవకాశం ఉంది, కావున అట్టి ఆక్సిడెంట్లను నివారించడానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాలు మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఆధ్వర్యంలో డేంజర్ సైన్ బోర్డులను 58వ డివిజన్ సిపిఐ కార్యదర్శి కొచ్చర్ల రాకేష్ కాంత్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రామ్ చందర్,గజిగంటి రవి, ఎస్ డి బర్కత్, త్రినేష్ తదితరులు పాల్గొన్నారు

# హంస వాహనంపై సరస్వతి అలంకారంలో శ్రీ మలయప్ప



తిరుమల,సెప్టెంబరు 25(ఎల్లో సింగం)
శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండో రోజైన గురువారం రాత్రి శ్రీమలయప్పస్వామి వారు సరస్వతి అలంకారంలో వీణ ధరించి హంస వాహనంపై తిరుమాడవీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా జరిగిన వాహనసేవలో వివిధ కళాబృందాల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**హంస వాహనం ,బ్రహ్మపద ప్రాప్తి**

హంస వాహనసేవలో శ్రీ మలయప్పస్వామి వారు జ్ఞానమూర్తిగా ప్రకాశిస్తాడు. ఐతిహ్యానుసారం బ్రహ్మ వాహనమైన హంస జ్ఞానానికి ప్రతీక. పాలను, నీళ్లను వేరుచేసే విచక్షణ దీని స్వభావం. ఇదిఆత్మానాత్మ వివేకానికి సూచిక. అందుకే ఉపనిషత్తులు పరమాత్మతో సంయోగం చెందిన మహనీయులను పరమహంసగా అభివర్ణిస్తున్నాయి. శ్రీవారు భక్తులలో అహంభావాన్ని తొలగించిజ్ఞానసిద్ధి, బ్రహ్మపద ప్రాప్తి కలిగించేందుకే హంస వాహనాన్ని అధిరోహిస్తాడని పురాణాలు ఘోషిస్తున్నాయి. కాగా బ్రహ్మోత్సవాలలో మూడో రోజైన శుక్రవారం ఉదయం 8 గంటలకు సింహవాహనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనసేవలు జరుగుతాయి. ఈవాహన సేవలో తిరుమలపెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో



అనిల్‌కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులుపాల్గొన్నారు.

# జీఎస్‌టీ ప్రతిఫలాలను ప్రజలకు అందించండి

- వ్యాపారులకు టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి సూచన
- ఎంపీ వేమిరెడ్డి ఆదేశాలతో నాలుగో రోజు అవగాహన కార్యక్రమం
- ప్రజలకు జీఎస్‌టీ 2.0 ద్వారా ప్రయోజనాలు





నెల్లూరు (ఎల్లో సింగం)
కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జీఎస్‌టీ 2.0 సంస్కరణల ప్రతిఫలాలను వ్యాపారులు సామాన్య ప్రజలకు అందించాలని టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి సూచించారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన జీఎస్‌టీ 2.0 కార్యక్రమంపై అవగాహన నాలుగో రోజుకు చేరుకుంది. గురువారం నెల్లూరు సిటీ పరిధిలోని పెద్ద బజారు సెంటర్‌లో స్థానిక వ్యాపారులకు, ప్రజలకు, దుకాణదారులకు జీఎస్‌టీ 2.0 ద్వారా కలిగే లబ్ధిని వివరించారు. జీఎస్‌టీ అమలుపై స్థానికులకు ఉన్న అపోహలను తొలగించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ 2.0 సంస్కరణలు తెచ్చి.. పేద, మధ్య తరగతి ప్రజలపై ధరల భారం తగ్గించిందన్నారు. నిత్యం ఇళ్లలో ఉపయోగించే వస్తువులపై కేంద్రం పన్నులు లేకుండా చేసిందన్నారు. అటు ప్రజలపై భారం తగ్గిస్తూనే.. ఉత్తమ సేవలు అందిస్తూ జీవన ప్రమాణాలు పెంచుతోందని అన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన పన్నులను రోడ్లు, రైల్వేలు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు కేంద్రం ఖర్చు చేస్తోందని చెప్పారు. జీఎస్‌టీ ద్వారా దాదాపు 2 లక్షల కోట్ల ప్రజా ధనం మార్కెట్‌లోకి వస్తుందని కేంద్రం అంచనా వేసిందని, దీని ద్వారా నగదు చలామణీ పెరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందని కేతంరెడ్డి వినోద్‌రెడ్డి అన్నారు. తమను అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని చెప్పారు. అలాగే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంత్రి నారాయణ సహకారంతో నెల్లూరు సిటీతో పాటు జిల్లా అభివృద్ధి దిశగా పయనిస్తోందని వివరించారు. జీఎస్‌టీ ద్వారా కలుగుతున్న లబ్ధిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలకు తమ మద్దతు ఇలాగే కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో 42, 43 డివిజన్ల క్లస్టర్ ఇంచార్జ్ ఎం డి జాఫర్ షరీఫ్, 43 డివిజన్ టిడిపి అధ్యక్షులు షేక్ జమీర్, టిడిపి మైనారిటీ నాయకులు న్యామతుల్లా, సయ్యద్ నౌషాద్, షేక్ ఫజల్ అహమద్, సయ్యద్ ముజహర్, డేవిడ్ జాన్, మహిళా క్లస్టర్ ఇంచార్జ్ గౌసున్నిసా, సుభహాని, ఖాదర్ బాష, వినయ్, కుక్క ప్రభాకర్, ఝాన్సీ, జవాద్ లతో పాటు బొందిలి కార్పొరేషన్ మాజీ రాష్ట్ర ఛైర్మన్ కిషోర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# 34 లక్షల మంది మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు

-2వరకు శిబిరాలు కొనసాగింపు
- వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి
- నున్న లో ఉచిత వైద్య శిబిరం సందర్శన

అమరావతి, (ఎల్లో సింగం)
రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 17 నుంచి ప్రారంభమైన "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" కార్యక్రమంలో భాగంగా సుమారు 34 లక్షల మంది మహిళలకు వైద్య పరీక్షలు చేసినట్లు వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. 16,000 పైగా వైద్య శిబిరాల ద్వారా మహిళలు ఉచిత పరీక్షలు చేయించుకుంటున్నార్నారు. మహిళలు 8 రకాల ఉచిత పరీక్షలు చేయించుకుంటు న్నారన్నారు.పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా నున్నలో ఏర్పాటు చేసిన "స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్" వైద్య శిబిరాన్ని మంత్రి గురువారంనాడు సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్), ఇతర స్క్రీనింగ్ పరీక్షలను చేస్తున్నట్లు తెలిపారు. ముందస్తు పరీక్షల ద్వారా అనుమానిత లక్షణాలున్నట్లు గుర్తించిన వారికి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. వచ్చే నెల 2వ తేదీ వరకు వైద్య శిబిరాలు కొనసాగుతాయన్నారు. ఈ శిబిరాల ద్వారా మహిళలు, చిన్నారులు, బాలబాలికలకు కలిపి కోటిన్నర మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. స్వస్థ్ నారి అంటే ఆరోగ్యవంతమైన మహిళ అని, సశక్త్ పరివార్ అంటే ఒక శక్తివంతమైన కుటుంబంలో అత్యంత ముఖ్య భూమిక పోషించే మహిళ ఆరోగ్యవంతంగా ఉంటే ఆ కుటుంబం కూడా ఆరోగ్యవంతంగా, శక్తివంతంగా తయారవుతుందని మంత్రి వివరించారు.

**క్యాన్సర్ పరీక్షలు**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో 18 ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరికీ నోటి క్యాన్సర్ పరీక్షలు, 18 ఏళ్ళ నిండిన ప్రతి యువతికీ రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, 30 ఏళ్ళు నిండిన ప్రతి మహిళకీ సర్వైకల్ క్యాన్సర్ పరీక్షల్ని ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు. మెడికల్ ఆఫీసర్లు, సూపర్ స్పెషలిస్ట్ లు, స్పెషలిస్టులు, ఎఎన్ఎంలు దాదాపు 18 వేల మంది రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. 24 గంటలూ పనిచేసే శాఖ ఏదైనా ఉందా అంటే అది ఒక్క వైద్యారోగ్య శాఖే అని, చిత్తశుద్ధితో, నిబద్ధతతో పనిచేస్తున్న వైద్య సిబ్బందిని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అభినందించారు.ఎన్టీఆర్ అంతటివారు పండిట్ దీన్ దయాళ్ మాజీ సిఎం ఎన్టీ



రామారావు గురించి గొప్పగా ఎలా మాట్లాడుకుంటామో ఉత్తరాదిలో ఏ రాష్ట్రానికెళ్లినా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గురించి అలా చెప్పుకుంటారని వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ అన్నారు. కుటుంబం కన్నా దేశహితం ముఖ్యమని, దేశంలో ఉంటున్న కోట్లాది ప్రజల అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమని ఆయన భావించారన్నారు. ఈ దేశంలో ఆర్థిక సంస్కరణలు పేదవారిని దృష్టిలో పెట్టుకొని తీసుకురావాలని మొట్టమొదట చెప్పిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ దేశం కోసం పని చేయాలన్న ఉద్దేశంతో జీవితాంతం బ్రహ్మచారిగా ఉండిపోయారన్నారు.

# నైతిక విలువలతో కూడిన విద్య అవసరం...

## సీఐ కె.సతీష్ కుమార్

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించేలా విద్యను అభ్యసించాలని బొబ్బిలి పట్టణ సీఐ కటకం సతీష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక సత్య సాయి జూని యర్ కాలేజ్ లో రోటరీ ఆధ్వర్యంలో ప్రాతిపతిక విద్య...అక్షరాస్యత పై విద్యా ర్థులకు అవగాహన కార్యక్రమాన్ని రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బొబ్బిలి పట్టణ సీఐ కటకం సతీష్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య ద్వారానే నైతిక జీవన విలువలు పెంపొందుతాయన్నారు. నైతిక విలువ లు లేకుండా ఎంత విద్యావంతులైన వారి చదువు నిష్ప్రయోజనమని అన్నారు. ప్రతి బిడ్డ తల్లిదండ్రులనుగౌరవించడం నేర్చుకోవాలన్నారు. మంచి చెడులు విచక్షణతో విద్యానభ్యసించా లన్నారు.18 సంవత్సరాలు నిండితేనే లైసెన్సు కలిగి వాహనాలను నడపాలని తెలిపారు.హెల్మెట్ ధరించకుండా, సెల్ ఫోన్ లు వాడుతూ వాహనాలను నడ పరాదని విద్యార్థులకు సూచించారు. అనంతరం రోటరీ జిల్లా అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ నిజ సంఘటనలు తెలుసుకోవటమే విద్యకాదని మన సుకు ఆలోచించ కలిగేలా శిక్షణ ఇవ్వట మే విద్య అన్నారు.మానవుల జీవితా న్ని మార్చగలిగే శక్తి గల ఆయుధం విద్య మాత్రమేనని అన్నారు.బాలికల విద్య ద్వారా సమాజం పరివర్తన చెందు తుందన్నారు. లింగ భేదం లేకుండా ప్రతి వారు విద్యను అందిపుచ్చుకుని ముం దుకు సాగాలన్నారు.కళాశాల కరస్పాం డెంట్ చింత అప్పారావు మాట్లాడుతూ విద్య ద్వారా సామాజిక గుణం, ప్రేమ, దయ పెంపొందించుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు విద్యా ప్రాము ఖ్యత పై మాట్లాడారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు సీఐ కటకం సతీష్ కుమా ర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం రోటరీ సభ్యులు, సాయి కాలేజ్ సిబ్బంది పట్టణ సీఐ కటకం సతీష్ కుమార్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ వంశీ ,రోటరీ కార్యనిర్వాహక కార్యదర్శి కె రామకృష్ణ,చినబాబు, చం దు, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు..




## శ్రీ దేవి శరన్నవ రాత్రులలో భరతనాట్య నృత్య ప్రదర్శన

**- భరత నాట్య నృత్య ప్రదర్శనతో అలరించిన చిన్నారులు.**

**- నేడు ఆలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం
భద్రాచలం టౌన్.భగవాన్ దాస్ కాలనీ లో గల శ్రీ దేవి శరన్నవ రాత్రుల భాగంగా బుధవారం అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో చిన్నారుల చే నిర్వహించిన భరత నాట్య నృత్య ప్రదర్శన అలరించింది. నటరాజ క్లాసికల్ డాన్స్ ఇన్స్టిట్యూషన్ నాట్యచారిణి లక్ష్మి లిఖిత ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శనలో చిన్నారులు పాల్గొని నృత్యాలతో భక్తులని అలరించారు.నృత్య ప్రదర్శనలో చిన్నారులు పాల్గొని నృత్యాలతో భక్తులని అలరించారు. 04 ఏళ్ళ వయసు నుండి 08 ఏళ్ళ వయసు కలిగిన చిన్నారుల నృత్యా లకు భక్తులు ముగ్దులయ్యారు. నృత్యా చేసిన చినర్ల పేర్లు హాసిని, కృతిక, కార్తీక, దీక్ష, తను శ్రీ, వేక్షిత, తనుజ, దీక్షిత, ప్రహాసిని, ఆముక్త మాల్యద నృత్య ప్రదర్శనతో అలరించారు. చిన్నారులను సాల్వత తో భక్తులు మరియు కమిటీ సభ్యులు సత్కరించారు. చిరు బహుమతి అందించారు.భగవాన్ దాస్ కాలనీ లో గల శ్రీ దేవి శరన్నవ రాత్రుల సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ యొక్క ముగ్గులు పోటీ శుక్రవారం ఉదయం 10:30 కు మొదలవుతుందని తెలిపారు. భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ మాజీ ఎమ్మెల్యే కుంజ సత్యవతి స్వగృహం సమీపంలో కలదు. ఈ ముగ్గుల పోటీలలో పాల్గొని గెలిచిన వారికీ బహుమతులు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుంజా ధర్మా, భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, ప్రియ, నాగేశ్వర రావు, సుదర్శన్, రామాచారి, సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత, స్వరూప, సుశీల, లీలావతి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ,ఉష, వాణి, రమణ, కమల, యశోద, మీనా, గణేష్, మహేష్, సంతోష్,హరికృష్ణ, గోపాల కృష్ణ, లత, రమ్య, జయ, మని, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## పులికాట్ పరిసరాల్లో 10 వేల తాటి చెట్లు నాటుతాం

### శ్రీసిటీ కోబెల్కో ఇండియా 15వ వార్షికోత్సవంలో శ్రీకారం








సూళ్లూరుపేట డివిజన్ ఎల్లో సింగం
శ్రీ సిటీలో జపాన్ కు చెందిన కొబెల్కో గ్రూప్ అనుబంధ సంస్థలు కొబె స్టీల్ 120 వ వార్షికోత్సవం మరియు కోబెల్కో కన్స్ట్రక్షన్ ఎక్విప్మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (కె సి ఇ ఐ) శ్రీసిటీ ప్లాంట్ 15వ వార్షికోత్సవాన్ని గురువారం తమ శ్రీసిటీ పరిశ్రమ ఆవరణలో వేడుకగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చెన్నైలోని జపాన్ కాన్సుల్ జనరల్ మునియో తకహషి, కాన్సుల్ నవోకో యుజావా, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, కోబెల్కో ఆగ్నేయాసియా మేనేజింగ్ డైరెక్టర్ కసమోరి, కె సి ఇ ఐ డైరెక్టర్ మరియు సి ఇ ఓ హయామా, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.
ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కె సి ఇ ఐ డైరెక్టర్ ఆర్డే ఫౌండేషన్‌తో కలిసి పెద్ద ఎత్తున చెట్ల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా శ్రీసిటీ పులికాట్ సరస్సు పరిసరాల్లో 10,000 తాటి మొక్కలను నాటడం లక్ష్యంగా నిర్దేశించుకుంది. వార్షికోత్సవం సందర్భంగా కోబెల్కో ప్రాంగణంలో పలువురు ప్రముఖులు మొక్కలు నాటడంతో దీనిని లాంఛనంగా ప్రారంభించారు. ఈ చొరవ సుస్థిరత, జీవవైవిధ్యం, పర్యావరణం పట్ల కోబెల్కో సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. భారతదేశంలో కోబెల్కో బృందం సాధించిన విజయాలను అభినందిస్తూ ముఖ్య అతిథి మునియో తకహషి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక వృద్ధి, పర్యావరణ నిర్వహణపై దృష్టి సారిస్తూ ముందుకు సాగుతున్న కంపెనీ ప్రగతి ప్రయాణాన్ని ఆయన ప్రశంసించారు. కొబెల్కో ప్రగతిలో ఇదో మైలురాయిగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి అభివర్ణించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టిన కంపెనీ సిఎస్సార్ చొరవను, దాని పర్యావరణ దృష్టిని ప్రశంసించారు. శ్రీసిటీలో కేవలం పరిశ్రమలే కాదు, పర్యావరణ వ్యవస్థలను నిర్మిస్తామని ఉద్ఘాటించారు. కొబెల్కో మొక్కల నాటే కార్యక్రమం 10 వేల నుంచి లక్షకు విస్తరించేలా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. శ్రీసిటీలో ఇతర జపనీస్ సంస్థలు కొబెల్కో స్పూర్తితో ఈ తరహా పర్యావరణహిత సిఎస్సార్ చర్యలకు చొరవ చూపాలని కోరారు. పర్యావరణ కోణంలో తాటి చెట్టు అత్యంత కీలకమైన వృక్ష సంపదగా ఆర్డే ఫౌండేషన్ ట్రస్ట్ జేవియర్ బెనెడిక్ పేర్కొన్నారు. ప్రత్యేకించి వర్షాలు, ఈశాన్య ఋతుపవనాలపై ఇది విశేష సానుకూల ప్రభావం చూపుతుందన్నారు. సి ఎస్ ఆర్ భాగస్వామిగా తనకు ఈ మొక్కలు పెంచేందుకు అవకాశం కల్పించిన కొబెల్కో సంస్థకు, శ్రీసిటీకి ధన్యవాదాలు తెలిపారు.

## విజయవాడలో పెరిగిన భక్తుల తాకిడి

### కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



విజయవాడ, (ఎల్లో సింగం)
నవరాత్రి ఉత్సవాలు నాలుగవ రోజుకు చేరుకున్నాయి. రెండవ రోజు నుంచి క్రమంగా భక్తుల సంఖ్య పెరగడం ప్రారంభించింది. నాలుగవ రోజు గురువారం శ్రీ కాత్యాయనీ దేవి అలంకృత అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున ఇంద్రకీలాద్రి పర్వతానికి చేరుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న “స్త్రీ శక్తి” పథకం ప్రభావం వల్ల మహిళా భక్తుల సంఖ్య బాగా పెరిగింది. భక్తుల సంఖ్యను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ రియల్ టైం డేటా ఆధారంగా ఎవరికీ ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తుండటంతో పాటు భక్తులకు అవసరమైన కనీస అవసరాలతో పాటు మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం కార్యనిర్వహణాధికారి శీనా నాయక్, నగర పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబు, నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్రలు అన్ని దశల్లోనూ భక్తుల అవసరాలను గమనిస్తున్నారు. ప్రధానంగా క్యూలైన్లలోని సాధారణ భక్తులకు మంచినీరు, పాలు పంపిణీతో పాటు ఎవరైనా అనారోగ్య పరిస్థితులు ఎదుర్కొన్న సమయంలో అవసరమైన వైద్య సహాయం వంటి అంశాలతో సహా దర్శనానంతరం లడ్డు విక్రయ కేంద్రాలు, అన్న ప్రసాద స్వీకరణ కేంద్రాలలో రద్దీని తగ్గించేందుకు అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు తీసుకోవాల్సిందిగా క్షేత్రస్థాయి అధికారులను ఆదేశిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలు పూర్తయ్యేంతవరకు ప్రతి ఉద్యోగి చిత్తశుద్ధితో అమ్మవారికి సేవ చేస్తున్నామనే భక్తి భావంతో విధులు నిర్వహించాలని ఉన్నతాధికారులు తమ తమ విభాగాలకు చెందిన సిబ్బందిని ఆదేశించారు.

## నగర శుభ్రతలో ఎటువంటి లోపం ఉండరాదు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు



విజయవాడ, (ఎల్లో సింగం)
నగరపరిశుభ్రతలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. గురువారం ఉదయం తన పర్యటనలో భాగంగా టిక్కిల్ రోడ్డు, పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్, ఎన్టీఆర్ కాలనీ, ఏలూరు రోడ్డు, గులాబీ తోట ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ పరిశీలించారు.

# స్వచ్ఛత అనేది ఒక్కరోజు కార్యక్రమం కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత

## కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్ .స్వచ్ఛత అనేది ఒక్కరోజు నిర్వహించే కార్యక్రమం కాదని, ప్రతి పౌరుడు నిరంతరం ఆచరించాల్సిన బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. పరిశుభ్రతా కార్యక్రమాలు సమాజంలో నిత్యకృత్యంగా కొనసాగితేనే ఆరోగ్యవంతమైన, శుభ్రమైన, పచ్చదనంతో కూడిన వాతావరణం ఏర్పడుతుందని ఆయన పౌరులకు పిలుపునిచ్చారు. భారత ప్రధాని పిలుపు మేరకు దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్రత్యేక జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆవరణలో ప్రత్యేక శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. విశ్వవిద్యాలయం ఆవరణలో గడ్డిని, పిచ్చిమొక్కలను తొలగించి పరిశుభ్రతను కాపాడే దిశగా అందరూ కలసికట్టుగా శ్రమదానం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఇంటి నుండి సమాజం వరకు ప్రతి ఒక్కరూ పరిశు భ్రతపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రతి ఇంటి వద్దే చెత్తను వేరు వేరు డబ్బాలలో వేసి సక్రమంగా పారవేయాలి. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ పడేయరాదు అని అన్నారు. మురుగు కాలువల్లో చెత్త పడితే నీటి ప్రవాహం ఆగిపోతుంది, దాంతో దోమల పెరుగుదల, పలు రకాల వ్యాధుల వ్యాప్తి జరుగుతుంది కాబట్టి ఈ విషయంపై ప్రతి పౌరుడూ జాగ్రత్తగా ఉండాలి అని కలెక్టర్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతేనని, సమాజం పరిశుభ్రంగా ఉండేలా అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వాతావరణంలోనే ఆరోగ్యకరమైన జీవనం సాధ్యమవుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులతో పాటు విద్యార్థులు, యువత ఇలాంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటే భవిష్యత్ తరాలకు పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన సమాజాన్ని అందించగలమని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు స్వచ్ఛతకు కట్టుబడి ప్రతిజ్ఞ చేసి, ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కట్టుబడి ముందడుగు వేసినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ సుజాత, ఏడి మైన్స్ దినేష్, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ ఏడి రమేష్, మెప్మా పీడీ రాజేష్ మరియు జిల్లా ఉద్యోగులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎంపీ వద్దిరాజు

ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

ఖమ్మం.రాష్ట్రంలో పాలన పూర్తిగా కుంటుపడిపోయిందని,తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు గొప్పగా అమలు చేసిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు తిరిగి అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.అధికార పార్టీ నాయకులు ప్రతిపక్షానికి చెందిన వారిని బెదిరించడం,ప్రశ్నించిన వారిపై అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తూ "డైవర్షన్ పాలిటిక్స్"చేస్తున్నారన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా ఖమ్మంలోని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నివాసం ఆవరణలో గురువారం జరిగిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఎంపీ రవిచంద్ర మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు తదితర ప్రముఖులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తూర్పారాబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాలను పట్టుకు తిరుగుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును పూర్తిగా విస్మరించారన్నారు.యూరియా కోసం రైతన్నలు రోజుల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తున్నదని,పింఛన్ల మొత్తాన్ని పెంచుతామని ఇచ్చిన హామీని గాలికొదిలేశారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతామని కామారెడ్డి బహిరంగ సభ నుంచి ఇప్పటిదాకా ఊదరగొట్టిన కాంగ్రెస్ నాయకులు

స్థానిక సంస్థలకు ఇప్పట్లో ఎన్నికలు పెట్టే పరిస్థితి కనిపించడం లేదన్నారు.అన్ని వర్గాల ప్రజల బాగోగులు,శ్రేయస్సును ఎల్లప్పుడూ కాంక్షించే కేసీఆర్ తెలంగాణ స్థానిక సంస్థలకు ఇప్పట్లో ఎన్నికలు పెట్టే పరిస్థితి కనిపించడం లేదన్నారు.అన్ని వర్గాల ప్రజల బాగోగులు,శ్రేయస్సును ఎల్లప్పుడూ కాంక్షించే కేసీఆర్ తెలంగాణ తొలి శాసనసభ సమావేశాలల్లోనే మహిళలు, బీసీలకు చట్టసభల్లో 33 శాతం చొప్పున రిజర్వేషన్స్ అమలు చేయాలని కోరుతూ తీర్మానించి కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు.కేసీఆర్ బీసీలు,బడుగు బలహీన వర్గాలకు మేలు చేయాలన్న చిత్తశుద్ధి కలిగిన గొప్ప నాయకుడని ఎంపీ రవిచంద్ర కొనియాడారు.బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ వంటి చోట్ల కూడా విద్యుత్ కోతలు నిత్యకృత్యంగా మారాయని, కేసీఆర్ పాలనలో ఎటువంటి అంతరాయం లేకుండా నాణ్యమైన కరెంట్ సరఫరా జరిగిందని ఎంపీ వద్దిరాజు వివరించారు.స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం తథ్యమన్నారు,అజయ్ నేతృత్వంలో కార్యకర్తలు కార్యోన్ముఖులై ఖమ్మం నగరం చుట్టూరా ఉన్న గ్రామాలలో పార్టీని గెలిపించుకుంటూ ముందుకు సాగాలన్నారు.ఆ విధంగా మనమంతా మరింత సంఘటితమై ఈ ఉమ్మడి జిల్లాలోని అత్యధిక అసెంబ్లీ సీట్లను గెలిపించుకుని ఇతర పార్టీ నాయకుల ఆశలను వమ్ము చేసి కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుందామంటూ ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. ఇటీవల



అమెరికా పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేసుకుని పుట్టినగడ్డకు విచ్చేసిన ఎంపీ రవిచంద్రను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ శాలువాతో సత్కరించారు. సమావేశానికి హాజరైన వారికి ఎంపీ వద్దిరాజు బతుకమ్మ, దసరా, దేవీ శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ,"జై కేసీఆర్ జైజై కేసీఆర్" అంటూ నినాదాలిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు కూరాకుల నాగభూషణం,గుండాల కృష్ణ, (ఆర్జేసీ),పగడాల నాగరాజు, రాకేష్ రెడ్డి,ఖమర్,నాగచంద్రారెడ్డి,వీరన్న తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# పంజాబ్ రాష్ట్రం చండీగఢ్ లో ముగిసిన సిపిఐ 25వ జాతీయ మహాసభలు

**- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులుగా మరోసారి కూనంనేని ఎన్నిక.**

**- సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సాబీర్ పాషా తొలిసారి ఎంపిక**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : ఐదు రోజులపాటు పంజాబ్ రాష్ట్రంలోని చండీగఢ్ లో జరిగిన సిపిఐ 25వ జాతీయ మహాసభలు గురువారంతో ముగిశాయి. ఈ మహాసభకు భద్రాద్రి జిల్లా నుంచి తొమ్మిదిమంది ప్రతినిధులుగా పాల్గొన్నారు. గురువారం జరిగిన జాతీయ సమితి ఎన్నికల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, కొత్తగూడెంకు చెందిన కూనంనేని సాంబశివరావు జాతీయ కార్యవర్గ సభ్యులుగా తిరిగి ఎన్నికయ్యారు. జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాకి తొలిసారిగా జాతీయ సమితి సభ్యులుగా ఎన్నికయ్యారు. జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన కూనంనేని ఐదు దశాబ్దాలుగా సీపీఐలో కీలకపాత్ర పోషిస్తున్నారు. 2005 నుంచి 2009 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2009లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలిశారు. తిరిగి 2023లో కొత్తగూడెం నియోజకవర్గం నుంచి ఎన్నికై ప్రస్తుతం ఎమ్మెల్యేగా, రాష్ట్ర కార్యదర్శిగా కూనంనేని కొనసాగుతున్నారు. జాతీయ సమితి సభ్యులుగా తొలిసారిగా ఎన్నికైన సాబీర్ పాషా విద్యార్థి దశ నుండి కమ్యూనిస్టు





పార్టీలో చురుకైన పాత్ర పోషించి యువజన నాయకునిగా, కార్మిక ఉద్యమాల్లో తనదైన భూమిక పోషించారు. 1995లో ఏఐఎస్ఎఫ్ కొత్తగూడెం కార్యదర్శిగా పనిచేస్తూ సిపిఐ సభ్యత్వం తీసుకున్నారు. ఏడు సవత్సరాలపాటు విద్యార్థి విభాగం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్ష, కార్యదర్శిగా విధులు నిర్వహించారు. 2001లో ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి ఏపి రాష్ట్రకార్యదర్శిగా బాధ్యలు చేపట్టారు. పార్టీ అవసరాల నిమిత్తం 2002 కొత్తగూడెం పట్టణ సిపిఐ కార్యదర్శిగా ఎంపికయ్యారు. 2005 నుండి 2010 వరకు కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆయన 2009-2017 వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శిగా పనిచేసిన ఆయన జిల్లా ఏర్పడిన నాటి నుంచి కార్యదర్శిగా కొనసాగుతున్నారు. అయన జాతీయ సమితి సభ్యులుగా ఎంపిక కావడం పట్ల పలువురు హర్యంవ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ చిన్ననాటి నుండి వామపక్ష భావాజాలంతో పెరిగిన తనను పార్టీ గుర్తించిందని, తనపై పెట్టిన పెద్ద బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి పార్టీ పురోభివృద్ధి కృషి చేయనున్నట్లు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి పాలాభిషేకం

## ఐ. ఎన్.టి. యు.సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఆధ్వర్యంలో

### కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ నందు రాష్ట్ర మంత్రులకు, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ కు పాలాభిషేకం చేసిన ఐఎన్టియుసి కాంగ్రెస్ నాయకులు!



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం టౌన్ .సింగరేణి సంస్థ నందు ఐఎన్టియుసి నాయకుల కృషి ఫలితంగా కార్మికులకు ఆనందం నింపే లాభాల ప్రకటన చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్ లకు కొత్తగూడెం ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి జడ్పీ చైర్ పర్సన్ కంచర్ల చంద్రశేఖర రావు, కాంగ్రెస్ నాయకులు, ఆళ్ల మురళి, కోనేరు సత్యనారాయణ(చిన్ని), ఐఎన్టీయూసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు, వారు మాట్లాడుతూ ముందుగా కార్మికులకు దసరా శుభాకాంక్షలు మరియు అభినందనలు తెలియజేయడం జరిగింది, అలాగే కార్మిక కుటుంబాల సహకారంతో కార్మికులు కష్టపడి ప్రొడక్షన్ తేవడం వల్లనే లాభాలు సాధ్యమైనవనీ కార్మిక కుటుంబ సభ్యులకు కూడా అభినందనలు తెలియజేశారు,

లిసింగరేణి కంపెనీ 2024%-%25 ఆర్థిక సంవత్సరానికి గాను లాభాలను ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,మొత్తం ?2360 కోట్ల లాభాల్లో 34% ను కార్మికులకు కేటాయించడం జరిగింది, సింగరేణి లోని పర్మనెంట్ ఉద్యోగులకు ?802.4 కోట్లు పంపిణీ చేయనున్నారు, కాంట్రాక్టు కార్మికులకు ప్రత్యేకంగా ?5,500 చొప్పున ఇవ్వనున్నారు,పెర్మనెంట్ మరియు కాంట్రాక్టు కార్మికులకు కలిపి సింగరేణి మొత్తం ?819 కోట్లు చెల్లించే పనిలో యాజమాన్యం ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ, ట్రెజరర్, సెంట్రల్ కమిటీ మెంబర్స్, బ్రాంచ్ కమిటీ మెంబర్స్, ఫిట్ కార్యదర్శిలు, ఆల్ కమిటీ మెంబర్స్, నాయకులు, కార్యకర్తలు, డిఎల్ఆర్ కార్మికులు, ఆల్ అప్రెంటిస్, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

# నూతన వస్త్ర బహూకరణ వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి



నందిగామ ఎల్లో సింగం

పట్టణంలో శ్రీకరం కళ్యాణ వేదిక , గర్మిడి మొగిలేశ్వరరావు - హరీష దంపతుల కుమార్తె నూతన వస్త్ర బహూకరణ వేడుకలో నందిగామ మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి గారు పాల్గొన్నారు. గురువారం నాడు శ్రీకరం కళ్యాణ వేదిక నందు జరిగిన కార్యక్రమంలో పాల్గొని చిరంజీవి సమన్వి కు అక్షింతలు వేసి ఆశీర్వదిచారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

## 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్

### సి ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎల్లో సింగం

భద్రాచలం టౌన్. ప్రభుత్వ కార్యాలయాలలో పరిశుభ్రతను సంస్థాగతీకరించడానికి మరియు పెండెన్సీని తగ్గించడానికి 212 బెటాలియన్, సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో గురువారం "స్వచ్ఛతా హీ సేవ"-2025 మరియు ప్రత్యేక ప్రచారం 5.0 ను నిర్వహిస్తున్నామని కంమాండెంట్ దీపక్ కుమార్ అన్నారు. సిఆర్పిఎఫ్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రభుత్వ కార్యాలయాలలో పరిశుభ్రతను సంస్థాగతీకరించడానికి మరియు పెండెన్సీని తగ్గించడానికి "స్వచ్ఛతా హీ సేవ"-2025 మరియు ప్రత్యేక ప్రచారం 5.0 నిర్వహిస్తున్నామని అన్నారు అందులో భాగంగా 17/09/2025 నుండి 02/10/2025 వరకు జరగనున్నాయని తెలిపారు. అట్టి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు సజావుగా అమలు చేయడానికి, కార్యక్రమం/ప్రచారం 15/09/2025 నుండి 30/09/2025 వరకు మరియు అమలు దశ 02/02/2025 నుండి 31/10/2025 వరకు నిర్వహించబడుతోంది అని స్పష్టం చేశారు. మొత్తం ప్రచారానికి రెండవ కమాండ్ ఆఫీసర్ దినేష్ కుమార్ మరియు రాకేష్ లాంబా అధ్యక్షత వహించనున్నారని ఆయన స్పష్టం చేశారు. అందులో భాగంగా గురువారం నాడు, సి ఆర్.పి. ఎఫ్. 212 బెటాలియన్ ప్రధాన కార్యాలయం "స్వచ్ఛతా హి సేవ-2025" ప్రచారం కింద ఒక ప్రత్యేక ప్రచారాన్ని (దేశవ్యాప్త శ్రమదానం మరియు ఏకకాలంలో శుభ్రపరిచే ప్రచారం అంటే "ఒక రోజు, కలిసి, ఒక గంట") విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ఈ బెటాలియన్ ఎంచుకున్న స్థలం "హనుమాన్ ఆలయం", ఏటపక్క మరియు బెటాలియన్ ప్రధాన కార్యాలయంలో ఉదయం 8గంటల నుండి ఉదయం 9 గంటల వరకు అందరు భాగస్వామితో నిర్వహించామని అన్నారు. ఈ ప్రచారం కింద, ఆలయం/బెటాలియన్ ప్రధాన కార్యాలయం మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రం చేశారు మరియు చెట్లు మరియు మొక్కలను కలుపు తీయడం మరియు శుభ్రపరచడం ద్వారా ఆ ప్రాంతాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చగలుగుతున్నామని స్పష్టం చేశారు, , దీనిని ఆ ప్రాంత స్థానిక ప్రజలు ఎంతో అభినందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో, బాలాజీ బి. సహాయక్ మా సమక్షంలో పరిశుభ్రత ప్రతిజ్ఞ చేశారు. మరియు డాక్టర్ బి. నిఖిల్ కుమార్ మరియు బెటాలియన్‌లోని అన్ని సబార్డినేట్ అధికారులు మరియు ఇతర సిబ్బందితో పాటు గ్రామస్తులు మరియు పాఠశాల విద్యార్థులు కూడా పాల్గొన్నారు. కమాండెంట్ 212 బెటాలియన్ ఈ ప్రచారం/కార్యక్రమం గురించి ప్రత్యేకంగా గ్రామస్తులు మరియు విద్యార్థులకు తెలియజేసింది మరియు వారి పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు ఇటువంటి ప్రచారాలు/కార్యక్రమాలను నిర్వహించాలని వారికి అవగాహన కల్పించింది.

# తిరుపతిలో భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



తిరుపతి సెప్టెంబర్ 25 (ఎల్లో సింగం)

తిరుపతి డిబిఆర్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన భువనేశ్వరి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను తుడా చైర్మన్, టీటీడీ బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు..ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన అయోధ్య రామమందిర నమూనా ఆలయాన్ని అందులోని బాల రామున్ని సందర్శించారు. అనంతరం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు.200 మంది కళాకారులు నెలరోజుల పాటు శ్రమించి అయోధ్యలో నిర్మించిన రామ మందిర నమూనా ఆలయాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ నమూనా ఆలయాన్ని తిరుపతి జిల్లా ప్రజలు విచ్చేసి దర్శించాలని కోరారు. పిల్లలు పెద్దలు సాయంత్రం వేళ ఆటవిడుపుగా ఎగ్జిబిషన్ కి వచ్చి తిలకించాలని కోరారు.

# 21 మినరల్ వాటర్ ప్లాంట్లను సీజ్



గుంటూరు,(ఎల్లో సింగం)

నగరంలో కలుషిత త్రాగు నీటిని సరఫరా చేయుచున్న 21 మినరల్ వాటర్ ప్లాంట్లను ప్రజారోగ్యం దృష్ట్యా వైద్యారోగ్య శాఖ సూచనల మేరకు సీజ్ చేయుట జరిగిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు గురువారం తెలియచేశారు.నగరంలో కొన్ని ప్రాంతాలలో కలుషిత త్రాగు నీరు మరియు ఆహారం వలన డయేరియా కేసులు నమోదౌతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మరియు నగర కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలో ఉన్న 120 మినరల్ వాటర్ ప్లాంట్లు సరఫరా చేయు త్రాగు నీటి శాంపిల్స్ ను మంగళగిరిలోని ఐ.పి.యం పి.హెచ్ ల్యాబ్, గుంటూరు మెడికల్ కాలేజీ ఆవరణలోని రీజినల్ పి.హెచ్ లాబరేటరీ నందు పరీక్షించగా అందులో 21 ప్లాంట్ల నుండి విక్రయించే నీటిలో హానికారిక బ్యాక్టీరియాను గుర్తించడం జరిగిందన్నారు. సదరు ల్యాబ్ ల రిపోర్టును నివేదిక రూపంలో ప్రభుత్వానికి పంపారని, ప్రభుత్వం తక్షణమే ప్రజారోగ్యానికి భంగం కలిగించే హానికారిక బ్యాక్టీరియాలను కలిగియున్న నీటిని విక్రయిస్తున్న మినరల్ వాటర్ ప్లాంట్లను వెంటనే సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.

# పట్టణంలో పదోవార్డు నందు సిమెంటు రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజీల

## శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించిన మున్సిపల్ చైర్ పర్సన్



నందిగామ పట్టణం : ఎల్లో సింగం

ప్రభుత్వ విప్ , స్థానిక శాసన సభ్యురాలు, తంగిరాల సౌమ్య ఆదేశానుసారం నందిగామ పట్టణ పరిధిలోని పదవ వార్డు నందు సిమెంటు రోడ్లు, కల్వర్టులు , డ్రైనేజీల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మండవ కృష్ణ కుమారి ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ పరిధిలోని పదో వార్డు అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన స్థానిక శాసన సభ్యులు తంగిరాల సౌమ్య వారి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణి శ్రీనివాస్ , కూటమి నేతలు, ఎమినిటీ సెక్రటరీ యోగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# "ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్"లో శ్రమదానం

గుంటూరు, ఎల్లో సింగం

స్వచ్ఛతను సామాజిక ఉద్యమంగా ప్రతి ఒక్కరూ భాధ్యతగా పాటించినప్పుడే గుంటూరు జిల్లా, నగరం క్లీన్ అండ్ గ్రీన్ గా మారుతాయని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. స్వచ్ఛత హీ సేవ 2025లో భాగంగా గురువారం గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని రెడ్ ట్యాంక్ కాంప్లెక్స్ లో "ఏక్ దిన్, ఏక్ గంట, ఏక్ సాత్"లో ఒక గంట శ్రమదానం చేసి పరిసరాలను నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్, డిప్యూటీ మేయర్ షేక్ సజిలా, పశ్చిమ నియోజకవర్గంలోని చుట్టగుంట వాకింగ్ ట్రాక్ లో ఎమ్మెల్యే గల్లా మాధవి, పెద్దపలకలూరులో పత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని పరిసరాలను శుభ్రం చేసి, మొక్కలు నాటి, స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రజలు స్వచ్ఛతను పాటిస్తూ, త్రాగునీరు, పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధ్యానత ఇవ్వాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా స్వచ్ఛత హీ సేవా 2025లో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి రోజు విస్తృతంగా స్వచ్ఛతపై వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో స్వచ్ఛత కార్యక్రమాలు జరుగుతున్నాయని, గుంటూరు జిల్లాని క్లీన్ అండ్ గ్రీన్ గా అభివృద్ధి చేసుకోవాడానికి, గుంటూరు నగరాన్ని జాతీయ స్థాయిలో నం.1 నగరంగా తీర్చిదిద్దుకోవడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులతో పాటు ప్రజల భాగస్వామ్యం కీలకమన్నారు. నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి భాధ్యతగా ఉండప్పుడే క్లీన్%డ%గ్రీన్ గుంటూరు సాకారమవుతుందన్నారు. ఇప్పటికే నగరంలో పారిశుధ్య విభాగంలో చేపట్టిన సంస్కరణల వలన జాతీయ స్థాయిలో ఉత్తమ స్థానంలో నిలిచామని, రానున్న కాలంలో అందరి సమిష్టి కృషితో మొదటి స్థానం దక్కించుకుంటామని పేర్కొన్నారు. నగర కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ స్వచ్ఛత హీ సేవలో భాగంగా మాస్ క్లీనింగ్, పచ్చదనం పెంపుకు మొక్కలను విరివిగా నాటుతున్నామన్నారు. ప్రజారోగ్య కార్మికుల సంక్షేమం కోసం ఈ నెల 28న మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నగరంలో స్వచ్ఛత కోసం నగర ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, సీనియర్ సిటిజన్లు, ట్యాక్స్ పేయర్స్ సంపూర్ణంగా సహకరిస్తున్నారని, రానున్న కాలంలో పారిశుధ్యం, పచ్చదనం పెంపులో నగరాన్ని అత్యుత్తమ స్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని తెలిపారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ సభ్యులు మహమ్మద్ నసీర్



అహ్మద్ మాట్లాడుతూ ప్రదాని మోడీ స్ఫూర్తితో స్వచ్ఛ భారత్ లో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ చేపట్టిన కార్యక్రమాల వలన సామాన్యులకు కూడా స్వచ్ఛతపై అవగాహన పెరిగిందన్నారు. ప్రజారోగ్యానికి భూతంగా మారిన సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగ నిషేదాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత కోసం వేల కోట్లు ఖర్చు చేస్తున్నాయని, ప్రజలు పర్యావరణ పరిరక్షణకు వ్యక్తిగతంగా భాధ్యత తీసుకోవడం ద్వారా భావి తరాలకు మంచి వాతావరణంను అందించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య, సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ(ఇంచార్జి) సుందర్రామిరెడ్డి, ఎంహెచ్ఓ (ఇంచార్జి) రామారావు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజారోగ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మైన్ యాక్సిడెంట్లో చనిపోయిన వారి పిల్లలకు గ్రేడ్ 3 క్లర్కులు ఉద్యోగాలు

## సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం





కొత్తగూడెం : సింగరేణిలో మైన్ యాక్సిడెంట్లో చనిపోయిన ఉద్యోగుల డిపెండెంట్ లకు 2009 అగ్రిమెంట్ ప్రకారం ఆనాడు గుర్తింపు సంఘం గా ఉన్న ఏఐటియుసి ఒప్పందం మేరకు సంస్థలో ఉన్న టెక్నికల్ అర్హత కలిగిన డిపెండెంట్ లకు మాత్రమే సూటబుల్ ఎంప్లాయిమెంట్ అనగా సూపర్వైజర్స్ గా టెక్నీషియన్స్ గా అవకాశం కల్పించ బడింది. కానీ నాన్ టెక్నికల్ డిగ్రీ కలిగి ఏదేని ఉద్యోగి ప్రమాదంలో చనిపోతే వారి డిపెండెంట్ లకి అండర్ గ్రౌండ్ జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఇలాంటి ప్రమాదాలు జరిగి చాలామంది ఉద్యోగులు చనిపోయారు. వారి పిల్లలకు సూటబుల్ ఉద్యోగాన్ని యాజమాన్యం కల్పించలేదు. ఇలాంటి ప్రమాదాలు జరిగి చాలామంది ఉద్యోగులు చనిపోయారు. వారి పిల్లలకు సూటబుల్ ఉద్యోగాన్ని యాజమాన్యం కల్పించలేదు. అందువల్ల గుర్తింపు సంఘం గా ఎన్నికైన తర్వాత ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని స్ట్రక్చరల్ కమిటీలో ఈ డిమాండ్ ని చేర్చి యాజమాన్యంతో అగ్రిమెంట్ చేయించడం జరిగింది. ఇది చట్టబద్ధంగా ఉండాలని పారిశ్రామిక వివాదాల చట్టం 12 (3) ప్రకారం ట్రైపార్టైంట్ అగ్రిమెంటు తేదీ.25.09.25 న హైదరాబాదులో డిప్యూటీ సిఎల్సి సమక్షంలో యాజమాన్యం మరియు గుర్తింపు సంఘం నాయకుల మధ్యన అధికారిక వ్రాతపూర్వక ఒప్పందం జరిగింది. అలాగే ఏదైనా ఉద్యోగి ఈ మధ్యకాలంలో మైన్ యాక్సిడెంట్కు గురి అయి చనిపోయి వారి వారసులకు జనరల్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఇచ్చినట్లయితే వారందరూ కూడా ఈ ఒప్పందం ప్రకారం సూటబుల్ ఎంప్లాయ్మెంట్ నాన్ టెక్నికల్ వారందరికీ గ్రేడ్ 3 క్లర్క్ (మినిస్ట్రియల్ స్టాఫ్) ఉద్యోగము కల్పించబడుతుంది. అందువల్ల అర్హులు ఎవరైనా ఉన్నాచో సర్కులర్ ప్రకారము దరఖాస్తు చేసుకోవాలి. సింగరేణి ఉద్యోగుల దృష్టిలో ఉన్న ప్రతి డిమాండ్ ను ఇప్పటికే స్ట్రక్చరల్ కమిటీలలో పెట్టి యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి చర్చించి అన్ని డిమాండ్లను పరిష్కరించుటకు గుర్తింపు సంఘం కృషి చేస్తుంది. ఇప్పటికే కొన్ని ఒప్పందాలను అమలు చేస్తూ సర్కులర్లను యాజమాన్యం జారీ చేసింది. ఇంకా కొన్ని సర్కులర్లు రావాల్సి ఉన్నవి. మరియు కొన్ని డిమాండ్లు కమిటీలు వేసి కమిటీ రిపోర్ట్ ప్రకారం అమలు చేయుటకు యాజమాన్యం సిద్ధంగా ఉంది. దీనిని గని కార్మికులు దృష్టిలో ఉంచుకొని గుర్తింపు సంఘంపై విశ్వాసముంచాలని కోరుతున్నాము.

# కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయము నందు

# వైభవముగా బతుకమ్మ సంబరాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యం లో బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ఈ రోజు సింగరేణి ప్రధాన కార్యాలయంలో ప్రధాన కార్యాలయము మరియు కార్పొరేట్ ఏరియా పరిధి లోని అన్ని డిపార్ట్మెంట్ లలో పని చేసే మహిళా ఉద్యోగులు వైభవముగా బతుకమ్మ సంబురాలలో బతుకమ్మ ఆటాపాటలో పాల్గొన్నారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా శ్రీమతి కే.విజయ లక్ష్మి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే.విజయ లక్ష్మి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళా ఉద్యోగులందరికి మరియు బతుకమ్మ పండుగ చేసుకునే సింగరేణి వ్యాప్తముగా గల మహిళా ఉద్యోగినులకు మరియు ఉద్యోగుల కుటుంబ సభ్యులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుతూ ఇంతమంది మహిళలు ఒక్క చోట ఈ బతుకమ్మ పండుగ లో పాల్గొనటం చాలా సంతోషం అని, తెలంగాణ ఆడపడుచులు అపురూపంగా జరుపుకునే గొప్ప వేడుక బతుకమ్మ అని, మన సంస్కృతికి ఇది దర్పణంగా నిలుస్తుందని అన్నారు. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ఈ రోజు అట్ల బతుకమ్మ ను నిర్వహించుకుంటున్నామని తెలిపారు. అనంతరం మహిళా ఉద్యోగులు అందరూ బతుకమ్మ ఆటాపాటలో పాల్గొన్నారు. తదుపరి ఈ బతుకమ్మ సంబురాలలో పాల్గొన్న మహిళలు తెచ్చిన బతుకమ్మలలో న్యాయ నిర్ణేతలు ఉత్తమమైన వాటిని ఎంపిక చేసి ప్రధమ, ద్వితీయ, తృతీయ మరియు పాల్గొన్న అందరికీ ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రోత్యహక బహుమతులు ప్రదానం చేశారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో కే.విజయ లక్ష్మి వెంకటేశ్వర్లు , గుర్తింపు సంఘం (ఏఐటియూసి) హెడ్ ఆఫీస్ పిట్ సెక్రటరీ ఎం.శ్యామ్ కిరణ్, ప్రాతినిధ్య సంఘం



కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.పితాంబర రావు సిఎంఓఏఐ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఆర్.కేశవ రావు తో పాటు కే.జానకి సాయిబాబు, జి.నాగ బిందు, సింగరేణి వుమెన్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి టి.సంధ్యా రాణి, ఏజిఎం(ఎఫ్ అండ్ ఏ) పి.సుమలత, డిజిఎం( పర్సనల్) లు కేసా నారాయణ రావు, బి.శివ కేశవ రావు, ముకుంద సత్యనారాయణ, అధికారులు, ఉద్యోగులు , సెక్యూరిటీ సిబ్బంది, కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్‌లో జిల్లా అథ్లెట్లకు రెండుపతకాలు.

## జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కే మహిధర్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : అథ్లెటిక్ ఫెడరేషన్ అఫ్ ఇండియ అద్వర్యం లో గుంటూరు, నాగార్జున యూనివర్శిటీ స్టేడియం లో నిన్నటితో ముగిసిన సౌత్ జోన్ నేషనల్ జానియర్ అథ్లెటిక్ చంపియన్షిప్ లో బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెట్లు 7 మంది తెలంగాణ రాష్ట్రనికి ప్రతినిత్యం వహించగా భద్రచలం కు చెందిన బి .పృద్విక కిడ్స్ జావెలిన్ త్రో లో రజిత పతకం ,సక్ .అమ్రిన్ జవెలిన్ త్రో లో కాంశ్య పతకం గేలుపొందారని బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటికి అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు .ఈ సందర్బముగా పతకాలు గెలుపొందిన క్రీడాకారులను మరియు జిల్లా అథ్లెటిక్ కోచ్ పి .నాగేందర్ ,భద్రచలం ఆథ్లెటిక్ కోచ్ జన్ను గిరిప్రసాద లను బద్రాద్రి జిల్లా క్రీడల అధికారి ఎం.పరంధామరెడ్డి ,తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరి కె.సారంగపాణి,జాతీయ కోచ్ ద్రోణాచార్య అవార్డు గ్రహిత నాగపురి రమేశ్ ,జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధచులు జి .రాదా కృష్ణ అభినందించారు.

# గుర్తింపు కార్మిక సంఘం ఎఐటియుసి ఆధ్వర్యంలో

## పీవీకే5 లో గేట్ మీటింగ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం : సింగరేణి లో మితిమీరిన సర్కార్ రాజకీయజోక్యం తో కార్మికులకు తీవ్ర నష్టం కలుగుతుంది అంటూ ఆవేదన వ్యక్తం చేసిన గుర్తింపు సంఘం ఎఐటియుసి లిసింగరేణి గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో పీవీకే5 లో గురువారం ఉదయం గేట్ మీటింగ్ నిర్వహించారు ఈ సమావేశం లో ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వి మల్లికార్జున్ రావు మాట్లాడుతూ సింగరేణి వార్షిక లాభాల వాటా విషయం లో ప్రభుత్వం,యాజమాన్యం కలిసి కార్మికులను మోసం చేసింది అని అన్నారు,గడిచిన 2024-2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలు 6400 కోట్లు రూపాయలు నికరంగా సంస్థకు రాగా నాలుగువేల కోట్ల రూపాయలు సంస్థ అభివృద్ధికై పక్కన పెట్టడం రాజకీయ కుట్రనే అని వివరించారు,మిగిలిన 2360 కోట్ల రూపాయల నుండి కార్మికులకు 34శాతం వాటాగా 819కోట్ల రూపాయల ప్రకటించారు అని గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం అధిక లాభాలు వచ్చిన సరే కార్మికులకు మాత్రం పంచిన వాటా తగ్గింది అని ఇది రాష్ట్ర ప్రభుత్వం,యాజమాన్యం కలిసి కార్మికులను మోసం చేసింది అని ఆగ్రహం వ్యక్తం చేశారు,దిన్ని గుర్తింపు సంఘం ఎఐటియుసి గా తీవ్రంగా ఖండించాం అని వివరించారు,అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికులకు కనీసం 10000 రూపాయలు ఇవ్వాలి అని గుర్తింపు సంఘం డిమాండ్ చేయగా వారికి 5500 రూపాయలు ఇచ్చి వారిని కూడా అవుమానపరిచారు అని అన్నారు,అదేవిధంగా సింగరేణి కార్మికులు ఏడుకుంటున్న ప్రధాన సమస్యలు పేర్క్స్ పై టాక్స్ యాజమాన్యమే భరించాలి అని కార్మికుల సొంత ఇంటి కల నెరవేర్చి ప్రతి కార్మికుడికి 20లక్షల వడ్డీ లేని రుణం ఇవ్వాలి అని,మారుపేర్ల సమస్య ను పరిష్కరించాలి అని అనేకసార్లు ప్రభుత్వనికి,యాజమాన్యానికి గుర్తింపు సంఘం ఎఐటియుసి ఆధ్వర్యం లో మెమొరాండంలు ఇచ్చిన కానీ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైంది అని అన్నారు,కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంది అని త్వరగా సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాలు చేపడతాం అని యాజమాన్యాన్ని హెచ్చరించారు.అదేవిధంగా ఎఐటియుసి చేస్తున్న పోరాటాలు చూసి ఆకర్షితులు అవుతున్న యువ కార్మికులు యూనియన్ లో చేరుతున్నారని ఈ రోజు పీవీకే5 లో అమన్ అనే ఫిట్టర్ నీ బ్రాంచ్ కార్యదర్శి కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు,సమావేశం లో సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జీ వీరాస్వామి,వైస్ ప్రెసిడెంట్ కత్తర్ల రాములు,పీవీకే5 పిట్ కార్యదర్శి హుమాయూన్,ఆఫీస్ బ్యారర్స్ సందబోయినా శ్రీనివాస్, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్,సీనియర్ నాయకులు కుర్రు రమేష్, భుక్య రమేష్,సాయి పవన్, రామచందర్,కుమారకృష్ణ, కుమార్,మరియు తాతిదారులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన మహిళ - ఆరోగ్యకరమైన కుటుంబం

- చంద్రగిరిలో “స్వస్త్ నారి - సశక్త్ పరివార్” అభియాన్ కార్యక్రమం
- మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన పులివర్తి సుధా రెడ్డి
- ఉచిత వైద్య శిబిరంలో రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్ స్క్రీనింగ్
- అంబులెన్స్ మరమ్మతులకు స్వయంగా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే సతీమణి





చంద్రగిరి, సెప్టెంబర్ 25(ఎల్లో సింగం):

ఆరోగ్యవంతమైన మహిళల ద్వారానే కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉండగలదని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అన్నారు. వికసిత్ భారత్ఏ2047 కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రారంభించిన “స్వస్త్ నారి - సశక్త్ పరివార్ అభియాన్” కింద సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపట్టిన ఆరోగ్య శిబిరాల్లో భాగంగా, చంద్రగిరి పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సుధా రెడ్డి ఈ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.అనంతరం ఆసుపత్రిలోని వినాయకుడికిప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు మంచి ఆహారం, మంచి నడవడికను నేర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత కొన్ని నెలలుగా ఉపయోగంలో లేని అంబులెన్స్ విషయమై పలువురు ఫోన్ చేసి తన దృష్టికి తీసుకువచ్చినట్టు తెలిపారు. తక్షణమే ఆమె స్వయంగా అంబులెన్స్ మరమ్మతులకు మరియు డ్రైవర్ జీతానికి ఖర్చులు భరించేందుకు ముందు కొచ్చారు. అధికారులను వెంటనే స్పందించమని కోరడంతో, అంబులెన్స్‌ను మరమ్మతులు చేసి తిరిగి సేవలలోకి తీసుకొచ్చారు.ఈ కార్యక్రమంలో మహిళలు తమ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. క్యాంప్‌లో రక్తపోటు, మధుమేహం, నోటి &రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్, బాలికలకు ఆరోగ్య పరీక్షలు, అనీమియా మరియు క్షయ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్య అధికారి డాక్టర్ కుసుమ, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ అరుణ, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

# మహిళ ప్రాణాలను కాపాడి మానవత్వం చాటుకున్న జెసి రాజు !



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పట్టణంలోని గాయత్రి కాలేజ్ దారిలో రోడ్డు మధ్యలో ఓ మహిళ స్పృహ తప్పి పడిపోయి ఉంది. అనేక మంది చూస్తూ వెళ్ళిపోతున్నారే తప్ప మహిళను పట్టిం చుకోకపోవడంతో అదే సమయంలో అటుగా వస్తున్న కారుణ్య ఫౌండేషన్ చైర్మన్, రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షుడు జెసి రాజు మానవత్వాన్ని చాటుకొని స్పృహ తప్పి పడిపోయిన మహిళకు సపర్యాలు చేశారు.ఎంతకు స్పృహలోకి రాకపోవటంతో వైద్య సహాయం కోసం 108 వాహనానికి సమాచారం అందించారు.కాని 108 వాహన సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పట్టణ సీఐ సతీష్ కుమార్ కు సమాచారం అందించడంతో ఆటోలో మహిళను స్థానిక ప్ర భుత్వాసుపత్రికి తరలించాలని సూచించారు. వెంటనే స్పృహ తప్పి పడిపో యిన మహిళ ను చంద్రశేఖర్ అనే వ్యక్తి సహాయంతో ఆటోలో బొబ్బిలి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొని వెళ్లి చేర్పించారు. వెంట వెంటనే వైద్య సిబ్బంది చికిత్సను అందించారు.వెంటనే పోలీస్ సిబ్బంది సంబంధికులు సమాచారం అందించా రు సుమారు 5 గంటల ప్రాంతంలో సద రు మహిళ స్పృహ లోనికి రావటంతో సంబంధికులు ఆమెను చినభోగిలి తీ సుకొని వెళ్లారు. స్పృహ తప్పి పడిపో యిన మహిళ పార్వతీపురం మన్యం జిల్లా, సీతానగరం మండలం చినబోగి ల గ్రామానికి చెందిన రాపాక యశోదగా ఆధార్ కార్డును బట్టి గుర్తించారు.సరైన సమయంలో ఆసుపత్రి కి తీసుకొని రా వటంతో ప్రాణాపాయం తప్పిందని ఆస్పత్రి వర్గాలు తెలియజేశారు.జెసి రాజు మాష్టారు ను పట్టణం ఉన్న ప్రము ఖులు అభినందించారు.

# నేడు నగరంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ

## విగ్రహ కమిటీ చైర్మన్ కందకట్ల శ్రీనివాసరావు



విజయవాడ, ఎల్లో సింగం

: విజయవాడ ఏలూరు లాకులు వద్ద 26 సెప్టెంబర్ శుక్రవారం ఉదయం 09: 30ని” చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని విగ్రహ కమిటీ చైర్మన్ మరియు రజక సంఘం అధ్యక్షులు ఏపీ కందగంట్ల శ్రీనివాస్ వెల్లడించారు. గాంధీనగర్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రజాకారుల సింహ స్వప్నం చాకలి ఐలమ్మ, రజాకార్ల అండదండలతో దేశ్ముఖ్ లు చేసిన అకృత్యాలు, ఆగడాలపై ప్రాణాలకు తెగించి పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ. పేదలపై పెత్తనం చెలాయించి కౌలు చేస్తున్న రైతులు భూములను ధాన్యాన్ని దోచుకుంటూ, నిజాం నవాబులను మూడు చెరువుల నీళ్లు తాగించి ముప్పతిప్పలు పెట్టిన వీరనారి అని శ్రీనివాస్ తెలియజేశారు. ప్రజా పోరాటాలకు స్పూర్తిగా అన్యాయాలను అరికట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలంగాణ %- ఆంధ్ర ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆమె పేరు తెలియని వారు ఉండరని అన్నారు .ఆమె 130 వ జన్మదినం సందర్భంగా విజయవాడ నగర%శీ% నడి బొడ్డున అతిపెద్ద విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ప్రముఖ నాయకులు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ లు బాల గోవింద్, కొండాయగుంట మల్లీశ్వరి బలరాం పాల్గొంటారని అన్నారు. ప్రజా పోరాటాలకు స్పూర్తిగా అన్యాయాలను అరికట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలంగాణ %-% ఆంధ్ర ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆమె పేరు తెలియని వారు ఉండరని అన్నారు .ఆమె 130 వ జన్మదినం సందర్భంగా విజయవాడ నగర%శీ% నడి బొడ్డున అతిపెద్ద విగ్రహాన్ని ప్రారంభిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ప్రముఖ నాయకులు వెల్లంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, దేవినేని అవినాష్, సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ లు బాల గోవింద్, కొండాయగుంట మల్లీశ్వరి బలరాం పాల్గొంటారని అన్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు, బీసీ సంఘాలు, బీసీ మహిళలు, ప్రజా సంఘాలు ఐకమత్యంగా పాల్గొని విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉకోటి శేషగిరిరావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రజక, మాదిగొండ శ్రీనివాసరావు, రాష్ట్ర కమిటీ జనరల్ సెక్రెటరీ మాదికొండ గోపాలకృష్ణ, జాయింట్ సెక్రెటరీ కందగట్ల రమేష్, రాష్ట్ర ట్రెజరర్ పిల్లుట్ల వంశీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, మానేపల్లి ఎం.వి.వి. సత్యనారాయణ మూర్తి, అత్యంత వెనుకబడిన కులాల సమైక్య విజయవాడ తదితరులు పాల్గొన్నారు.

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in